11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 98 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | ఆదివారం 14 డిసెంబర్ 2025 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :98 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | SUN 14 DECEMBER 2025 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## నా ఉన్నతికి కారణం ఉపాధ్యాయులే..
# విద్యతో పాటు విలువలు ముఖ్యం

- మంగళగిరి డాన్ బాస్కో పాఠశాల స్వరో?త్సవాలకు హాజరైన మంత్రి లోకేశ్
- పాఠశాలకు పూర్తి సహకారం అందిస్తానని విద్యాశాఖ మంత్రిగా హామీ
- కలిసికట్టుగా పాఠశాలను బలోపేతం చేద్దామని పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, మానవతా విలువలు కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి తన ఉపాధ్యాయులే కారణమని ఆయన గుర్తుచేసుకున్నారు. మంగళగిరిలోని డాన్ బాస్కో ఉన్నత పాఠశాల స్వరో?త్సవ వేడుకలకు లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఆవరణలో స్వరో?త్సవ శిలాఫలకాన్ని, నూతన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు.
అనంతరం జరిగిన సభలో లోకేశ్ మాట్లాడుతూ.. "డాన్ బాస్కో అంటే ప్రేమ, సేవ. అనాథలకు అండగా నిలుస్తూ, ఇల్లు లేని వారికి నీడ కల్పిస్తూ, ఆకలితో ఉన్నవారికి అన్నం పెడుతున్న గొప్ప వ్యవస్థ ఇది. 50 ఏళ్లుగా దివ్యాంగులకు అండగా నిలుస్తూ వారి పురోభివ ృద్ధికి క ృషి చేస్తోంది" అని ప్రశంసించారు. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 35 పాఠశాలల ద్వారా విద్యతో పాటు విలువలను అందిస్తోందని కొనియాడారు.పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ, ఎయిడెడ్ వ్యవస్థ రద్దయిన విషయాన్ని ప్రస్తావించారు. విద్యాశాఖ మంత్రిగా పాఠశాలకు అన్ని విధాలా అండగా నిలబడి, సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఏ స్థాయికి వెళ్లినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, పాఠశాలను మర్చిపోవద్దని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేసి డాన్ బాస్కో పాఠశాలను దేశంలోనే అద్భుతమైన విద్యాసంస్థగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.



## ఇక జీవితంలో నగరిలో గెలవలేవు
### రోజాకు స్థానిక నేతల వార్నింగ్

- రోజా రాజకీయ జీవితం తాము పెట్టిన భిక్షేనన్న టీడీపీ నేతలు
- ఇకపై నగరిలో రోజా గెలవడం అసాధ్యమని స్పష్టీకరణ
- తాము పార్టీ మారడానికి రోజానే కారణమని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:**మాజీ మంత్రి, వైసీపీ నేత రోజాపై సొంత నియోజకవర్గం నగరి టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రోజా రాజకీయ జీవితం తాము పెట్టిన భిక్షేనని, ఆమె అహంకారంతో మాట్లాడుతున్నారని

వివరాలు 2లో..

## కోటి సంతకాల తరలింపు...
### జిల్లాల కేంద్రాల నుంచి తాడేపల్లికి ర్యాలీలకు అనుమతి కోరిన వైసీపీ



- కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైసీపీ నిరసన
- కోటి సంతకాల సేకరణ కార్యక్రమంపై డీజీపీకి లేఖ
- సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్న జగన్

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ తన ఉద్యమాన్ని ఉద్ధ ృతం చేసింది. ఇందులో భాగంగా చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమానికి సంబంధించి వాహన ర్యాలీలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర డీజీపీకి అధికారికంగా లేఖ రాసింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఈ మేరకు డీజీపీకి విజ్ఞప్తి చేశారు.

వివరాలు 2లో..

## తమ ఊరికి రోడ్డు లేదన్న అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక...
### కొన్ని గంటల్లోనే నిధులు మంజూరు చేసిన పవన్



- అంధుల క్రికెట్ కెప్టెన్ దీపిక విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం తక్షణ స్పందన
- మా ఊరికి రోడ్డు లేదని చెప్పడంతో గంటల వ్యవధిలోనే చర్యలు
- మడకశిర నియోజకవర్గంలోని తంబలహెట్టి గ్రామానికి రోడ్ల నిర్మాణం
- రెండు రోడ్ల కోసం మొత్తం రూ.6.2 కోట్ల నిధులు మంజూరు

**పెన్ పవర్ డెస్క్:**ఇటీవల వరల్డ్ కప్ భారత అంధుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక చేసిన ఒక విజ్ఞప్తిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గంటల వ్యవధిలోనే స్పందించి, ఆమె స్వగ్రామానికి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. పరిపాలనలో తనదైన వేగాన్ని చూపిస్తూ, ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు.వివరాల్లోకి వెళితే.. తన స్వగ్రామమైన మడకశిర నియోజకవర్గం, అమరాపురం

వివరాలు 2లో..

## ఏపీలో నూతన కానిస్టేబుళ్లకు ఈ నెల 16న నియామక పత్రాలు..
# హాజరుకానున్న సీఎం చంద్రబాబు



- కానిస్టేబుల్ అభ్యర్థులకు గుడ్ న్యూస్
- ఈ నెల 16న అపాయింట్‌మెంట్ లెటర్లు
- మంగళగిరిలో కార్యక్రమం... పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి వంగలపూడి అనిత
- అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు హాజరయ్యేలా ఏర్పాట్లు

వివరాలు 2లో..

## అమరావతి రైతులకు కేంద్ర మంత్రి పెమ్మసాని స్పష్టత..
# భూములివ్వకుంటే సేకరణే!

- అమరావతి రైతుల సమస్యలపై త్రిసభ్య కమిటీ కీలక సమావేశం
- ల్యాండ్ పూలింగ్‌కు భూములివ్వని రైతులతో మరోసారి చర్చలు
- సమీకరణ కుదరకపోతే వచ్చే నెలలో భూసేకరణ నోటిఫికేషన్
- ప్లాట్ల విషయంలో ప్రతినెలా వాస్తు మార్పులు సాధ్యం కాదన్న కేంద్రమంత్రి



వివరాలు 2లో..

# విశాఖను నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- కాగ్నిజెంట్ రాకతో వేలాదిగా ఉద్యోగావకాశాలన్న మంత్రి
- గత ప్రభుత్వ హయాంలో విశాఖ గంజాయి హబ్‌గా మారిందని విమర్శ
- అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ అసత్య ప్రచారం చేస్తుందన్న వాసంశెట్టి సుభాశ్

**పెన్ పవర్ డెస్క్:**సీఎం చంద్రబాబు నేత ృత్వంలో విశాఖపట్నం నగరాన్ని నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా, ఐటీ-పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులే ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇటీవల విశాఖలో ప్రారంభమైన కాగ్నిజెంట్ సంస్థ ద్వారా వేలాది ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు.ఈ అభివ ృద్ధిని చూసి ఓర్వలేక

వివరాలు 2లో..




## ఇలాంటి ఉద్యోగాలు మన తరంతోనే ఆఖరు
### మైక్రోసాఫ్ట్ ఇండియా హెడ్ పునీత్ చందోక్



- స్థిరమైన ఉద్యోగాల శకం ముగిసిందన్న పునీత్
- ఏఐ ఉద్యోగాలను దొంగిలించదు, వాటి స్వరూపాన్ని మారుస్తుందని వెల్లడి
- నేర్చుకోవడానికి నిరాకరించడమే ఉద్యోగాలకు అసలైన ముప్పు అని హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ప్రస్తుత ఉద్యోగాల భవిష్యత్తుపై మైక్రోసాఫ్ట్ ఇండియా, సౌత్ ఏషియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్ ప్రపంచంలో స్థిరమైన, దీర్ఘకాలిక ఉద్యోగాలు అనుభవిస్తున్న మన తరమే చివరిదని, భవిష్యత్తులో ఉద్యోగాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మైక్రోసాఫ్ట్ ఏఐ టూర్‌లో భాగంగా సీఈఓ సత్య నాదెళ్ల కార్యక్రమం

వివరాలు 2లో..

## మరో వివాదంలో తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్



- మరోసారి వార్తల్లో తిరువూరు ఎమ్మెల్యే
- సొంత పార్టీ మండల అధ్యక్షుడిపై వాట్సాప్ స్టేటస్‌తో ఆరోపణలు
- పేకాట క్లబ్ నడుపుతున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:**తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ మరోసారి వివాదానికి కేంద్ర బిందువుగా మారారు. సొంత పార్టీ నేతలే లక్ష్యంగా

వివరాలు 2లో..

## రాహుల్, సిద్ధూలకు ఒకే సమస్య.. పని చేయకుండానే పదవులా?



- పనితీరు చూపించకుండానే ఉన్నత పదవులు ఆశిస్తున్నారని భగవంత్ మాన్ ఎద్దేవా
- ముందు పని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యంలో అధికారాన్ని సంపాదించుకోవాలి కానీ డిమాండ్ చేయకూడదని హితవు

వివరాలు 2లో..

## మాటలతో యుద్ధాలు గెలవలేం, స్పష్టమైన చర్యలతో విజయం సాధిస్తాం

- ప్రపంచంలోని పలు ప్రాంతాలు అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయని వ్యాఖ్య
- భారత్‌కు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందన్న అనిల్ చౌహాన్
- విధుల్లో నిర్లక్ష్యం పనికి రాదని, ఎవరు చేసే తప్పులకు వారే బాధ్యులన్న అనిల్ చౌహాన్



**పెన్ పవర్ డెస్క్:**మాటలతో యుద్ధాలను గెలవలేమని, స్పష్టమైన చర్యల ద్వారానే విజయం సాధ్యమని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ, తామే విజయం సాధించామని ఆ దేశం ప్రకటనలు చేసుకుంటున్న నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

## జగన్ కు ఇక ఛాన్స్ లేనట్లేనా? రీజన్ అదేనా?

వైఎస్ జగన్ ఆశలు 2029 ఎన్నికల్లో కూడా నెరవేరేటట్లు కనిపించేటట్లు లేదు. ఇందుకు అనేక కారణాలున్నాయి. కూటమి ప్రభుత్వం అనేక తప్పిదాలు చేసినప్పటికీ వారు జనంలో ఉంటున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉంటేనే అభివ ృద్ధి సాధ్యమవుతుందని చెబుతున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం ప్రజల్లోకి బాగా వెళ్లినట్లు కనిపిస్తుంది. కూటమి కలిసి ఉన్నంత కాలం జగన్ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉండకపోవచ్చని ఉండవల్లి అరుణ్ కుమార్ వంటి వారు కూడా చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కుల రాజకీయాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఉంటుంది. అదే సమయంలో కూటమి ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాలను విస్మరించడం లేదు.

**మూడు జిల్లాలు మినహా...**

వైసీపీకి ప్రస్తుతం రాయలసీమలోని మూడు జిల్లాల్లో తప్పించి ఎక్కడా బలం పుంజుకోలేదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. రాయలసీమలోనూ కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో మాత్రమే వైసీపీ ఈ రెండేళ్లలో కాస్త పుంజుకుందని, కానీ కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల్లో వైసీపీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నది విశ్లేషకుల అంచనా. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర?యాలు కొన్ని ప్రజల్లో అసంత ృప్తికి గురి చేసినప్పటికీ అది వైసీపీకి ప్లస్ అయ్యేంతగా లేవన్నది వాస్తవం. ఎందుకంటే కొద్దో గొప్పో.. బతిమాలి కేంద్రం నుంచి నిధులను తీసుకు రావడంలో చంద్రబాబు ఒకింత సక్సెస్ అవుతుండటంతో వైసీపీ వైపు చూసే అవకాశం లేదంటున్నారు.

**కూటమి కలిసి ఉన్నంత కాలం...**

ముఖ్యంగా పవన్ కల్యాణ్ వంటి వారు కూటమిలో మిత్రులుగా ఉండటం కూడా కలిసి వచ్చే అంశమే. జనసేనకు ఓటింగ్ లేకపోయినా సామాజికవర్గం, ఫ్యాన్స్ బలం పోలింగ్ కేంద్రాల వద్ద కూటమికి అండగా ఉంటుందన్న భావన వ్యక్తమవుతుంది. పవన్ కల్యాణ్, చంద్రబాబు, లోకేశ్ లు నిత్యం జనంలో ఉండటంతో పాటు సమస్యల పరిష్కారానికి కొద్దో గొప్పో క ృషి చేయడం కూడా కలిసి వచ్చే అంశంగా చెబుతున్నారు. కూటమికి, జగన్ ప్రభుత్వానికి మధ్య పోలిక పెట్టి చూస్తే పెద్దగా తేడా లేకపోవడం కూడా ఎన్డీఏ విజయానికి దోహదపడతాయంటున్నారు. అయితే ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటంతో లెక్కలు మారే అవకాశాలు కూడా లేకపోలేదు. ఇప్పటి వరకూ అయితే జగన్ కు వచ్చే ఎన్నికల్లోనూ ఛాన్స్ లేనట్లేనని అంటున్నారు.

### అమరావతి రైతులకు కేంద్ర మంత్రి పెమ్మసాని స్పష్టత..

# భూములివ్వకుంటే సేకరణే!

రాజధాని అమరావతి రైతులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద ృష్టి సారించాయి. ఈ అంశంపై ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణాభివ ృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక విషయాలు వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్‌కు ఇప్పటికీ భూములు ఇవ్వని రైతులతో మరోసారి చర్చలు జరుపుతామని, ఒకవేళ వారు అంగీకరించకపోతే వచ్చే నెల మొదటి వారంలో భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన పెమ్మసాని, సుమారు 2,400 ఎకరాల భూమి ఇంకా ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాలేదని తెలిపారు. వీధిపోటు వంటి సమస్యలున్న ప్లాట్లకు ఒకసారి మార్పులు చేసే అవకాశం కల్పిస్తామని రైతులకు సూచించారు. అయితే, "ప్రతి నెలా వాస్తు మార్పులు చేయడం సాధ్యం కాదు. సమస్యలు ఉన్నవారు ఒకేసారి వచ్చి పరిష్కరించుకోవాలి" అని ఆయన తేల్చి చెప్పారు. జరీబు భూముల సమస్య పరిష్కారానికి నెల రోజుల సమయం పడుతుందని, సాయిల్ టెస్ట్ తర్వాత తుది నిర?యం తీసుకుంటామని తెలిపారు.

తాడికొండ బైపాస్ నిర్మాణం వల్ల నష్టపోయిన రైతులకు టీడీఆర్ బాండ్లు అందజేస్తామని పెమ్మసాని భరోసా ఇచ్చారు. హెల్త్ కార్డుల అంశంపై గ్రామసభలు నిర్వహించి నిర?యిస్తామని చెప్పారు. గ్రామాల్లో డీపీఆర్ ప్రకారం మౌలిక సదుపాయాల కల్పన, ఎల్‌పీఎస్ ప్రాంతాల్లో సరిహద్దు రాళ్ల ఏర్పాటు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న 18 కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి వివరించారు.

# కోటి సంతకాల తరలింపు...

### జిల్లాల కేంద్రాల నుంచి తాడేపల్లికి ర్యాలీలకు అనుమతి కోరిన వైసీపీ

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సేకరించిన కోటి సంతకాల పత్రాలు ఈ నెల 10వ తేదీన జిల్లా కేంద్రాలకు చేరుకున్నాయి. ఈ పత్రాలను డిసెంబరు 15న తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించాల్సి ఉంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాల నుంచి తాడేపల్లి వరకు వాహన ర్యాలీలు నిర్వహించనున్నట్లు వైసీపీ తెలిపింది. ఈ ర్యాలీలు, సంతకాల పత్రాల రవాణా సజావుగా సాగేందుకు అనుమతి అవసరమని, దీని కోసం అన్ని జిల్లాల ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని లేళ్ల అప్పిరెడ్డి తన లేఖలో డీజీపీని కోరారు. తాడేపల్లికి పత్రాలు చేరుకున్న అనంతరం, డిసెంబరు 18న పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ గవర్నర్‌ను కలిసి ఈ సంతకాల పత్రాలను అధికారికంగా సమర్పిస్తారని లేఖలో పేర్కొన్నారు.

### ఏపీలో నూతన కానిస్టేబుళ్లకు ఈ నెల 16న నియామక పత్రాలు..

# హాజరుకానున్న సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నిరీక్షణకు తెరపడనుంది. ఈ నెల 16వ తేదీన వారికి నియామక పత్రాలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమం కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించారు.

డీఐజీ ఏసుబాబు, గుంటూరు జిల్లా ఎస్పీ వకుళ్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్ బాబుతో కలిసి ఆమె ఏర్పాట్లను పర్యవేక్షించి, పలు సూచనలు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులు తమ కుటుంబసభ్యులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా విస్త ృత ఏర్పాట్లు చేస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

### రాహుల్, సిద్ధూలకు ఒకే సమస్య..

# పని చేయకుండానే పదవులా?

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పంజాబ్ కాంగ్రెస్ నేత నవజ్యోత్ సింగ్ సిద్ధూపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. క్షేత్రస్థాయిలో పనితీరు కనబరచకుండానే ఉన్నత పదవులు ఆశించడం వారిద్దరిలో ఉన్న ప్రధాన సమస్య అని ఆయన ఎద్దేవా చేశారు. "నన్ను ప్రధానిని చేయండి, నేను ఏదో ఒకటి చేస్తాను అని రాహుల్ గాంధీ చెబుతుంటారు. కానీ దేశ ప్రజలు మాత్రం.. ముందు మీరు ఏదైనా చేసి చూపించండి, ఆ తర్వాతే మిమ్మల్ని ప్రధానిని చేసే విషయం ఆలోచిస్తాం అంటున్నారు" అని మాన్ అన్నారు.

పంజాబ్‌లో నవజ్యోత్ సింగ్ సిద్ధూ కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారని ఆయన విమర్శించారు. "నన్ను ముఖ్యమంత్రిని చేయాలని సిద్ధూ పంజాబ్ ప్రజలను కోరుతున్నారు. కానీ, ముందు మీ పనితీరు చూపించండి, ఆ తర్వాత ఆలోచిస్తామని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు" అని మాన్ తెలిపారు. అధికారాన్ని డిమాండ్ చేయడం కాదని, ప్రజాస్వామ్యంలో దాన్ని పనితీరుతో సంపాదించుకోవాలని హితవు పలికారు.

ఇటీవల నవజ్యోత్ సిద్ధూ భార్య నవజ్యోత్ కౌర్.. పంజాబ్ కాంగ్రెస్ నాయకత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో భగవంత్ మాన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కాంగ్రెస్‌లో జవాబుదారీతనం, స్పష్టత లేవనడానికి ఇలాంటి బహిరంగ విమర్శలే నిదర్శనమని ఆయన పరోక్షంగా అన్నారు.

# ఇలాంటి ఉద్యోగాలు మన తరంతోనే ఆఖరు

- మొదటి పేజి తరువాయి

సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "మీరూ నేనూ స్థిరమైన ఉద్యోగాలు కలిగి ఉండే చివరి తరం. మన పిల్లలు వివిధ రకాల పనుల పోర్ట్‌ఫోలియో (గిగ్ వర్క్) చేపడతారు" అని చందోక్ స్పష్టం చేశారు. ఏఐ ఉద్యోగాలను దొంగిలించదని, కేవలం వాటిని విడదీస్తుందని (అన్‌బండిల్) ఆయన వివరించారు. ఒకప్పుడు ఏదైనా ఒకటి నేర్చుకుని, జీవితాంతం అదే నైపుణ్యంతో కెరీర్‌లో కొనసాగే విధానం ఇకపై పనిచేయదని తెలిపారు.

మారుతున్న కాలంలో అసలైన ముప్పు టెక్నాలజీ కాదని, నేర్చుకోవడానికి నిరాకరించడమేనని చందోక్ హెచ్చరించారు. "ఈ కొత్త ఏఐ యుగంలో నిజమైన పింక్ స్లిప్ ఆటోమేషన్ కాదు, నేర్చుకోవడానికి నిరాకరించడమే" అని ఆయన అన్నారు. ప్రతిరోజూ అప్రస్తుతం కాకుండా ఉండేందుకు నిరంతరం యుద్ధం చేయాల్సిన అవసరం ఉందని, నేర్చుకోవడమనేది ఆక్సిజన్ మాస్క్ లాంటిదని ఆయన పోల్చారు.

ఇదే కార్యక్రమంలో మాట్లాడిన మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, ఏఐ యుగంలో డేటా అత్యంత కీలకమైన ఆస్తి అని అన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ ఏఐ సాధనాలు విజయవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. మహారాష్ట్రలో సైబర్ భద్రత కోసం ప్రవేశపెట్టిన టూల్స్ వల్ల నాగ్‌పూర్‌లో సైబర్ నేరాల దర్యాప్తు సమయం 80 శాతం తగ్గిందని ఉదహరించారు. అదానీ సిమెంట్, యస్ బ్యాంక్, ఆదిత్య బిర్లా గ్రూప్ వంటి సంస్థలతో కలిసి ఏఐ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు. ఏఐ యుగంలో రాణించాలంటే నిరంతర అభ్యసనం, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్న వేళ, చందోక్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

### మాటలతో యుద్ధాలు గెలవలేం, స్పష్టమైన

# చర్యలతో విజయం సాధిస్తాం

- మొదటి పేజి తరువాయి

శనివారం హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో ఆయన మాట్లాడుతూ, క్రమశిక్షణ, ప్రణాళిక, వేగంగా కచ్చితమైన నిర?యాలను అమలు చేయడం ద్వారానే నిజమైన ద ృఢత్వం లభిస్తుందని అన్నారు. బలహీన వ్యవస్థల కారణంగా ప్రపంచంలోని పలు ప్రాంతాలు అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయని, దానివల్ల తరుచూ అభద్రత, ఘర్షణాత్మక పరిస్థితులు తలెత్తుతున్నాయని పాకిస్థాన్‌కు పరోక్షంగా బదులిచ్చారు. అదే సమయంలో, మనకు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉండటం, సాయుధ దళాల నైపుణ్యం, ద ృఢమైన వ్యవస్థలు భారత్‌కు బలమని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను భారత బలగాలు అందిపుచ్చుకుంటున్నాయని తెలిపారు. ఈ అకాడమీలో క్యాడెట్లకు అత్యుత్తమ శిక్షణ అందిందని కొనియాడారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితులనూ ఉపేక్షించేది లేదని, ఎవరి తప్పులకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఒకప్పుడు యుద్ధాలు క్షేత్రస్థాయిలో జరిగేవని, ఇప్పుడు సాంకేతికతదే కీలక పాత్ర అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని స్పష్టం చేస్తూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఇక జీవితంలో నగరిలో గెలవలేవు

- మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు. ఈరోజు నగరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీశైలం బోర్డు మాజీ చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, పలువురు ఎంపీపీలు రోజాపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ.. "నగరిలో రోజా రాజకీయ భవిష్యత్తు ముగిసింది. ఇక ఆమె జీవితంలో ఇక్కడ గెలవలేదు. ఎంపీపీ ఎన్నికలు న్యాయబద్ధంగానే జరిగాయి. 'ఓ అబ్బకు పుట్టావా' అంటూ ఆమె మాట్లాడటం బాధాకరం. ఆమె ఎవరికి పుట్టారో తెలుసుకోవాలి. నియోజకవర్గ చరిత్రలోనే అత్యంత దారుణంగా ఓడిపోయింది రోజానే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మా సత్తా ఏంటో చూపిస్తాం" అని హెచ్చరించారు. మరో నేత, వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. రోజా ఫ్రస్ట్రేషన్‌తో మదమెక్కి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మేము పార్టీ మారలేదు. టీడీపీ తరఫున రెండుసార్లు ఓడిపోయి, పార్టీ మారి మా దయతో ఎమ్మెల్యే అయింది రోజానే. 2014కు ముందు ఆమె ఆర్థిక పరిస్థితి ఏంటి? ఇప్పుడు ఏంటి? ఆమె వల్లే మేము పార్టీ మారాం" అని స్పష్టం చేశారు. సీనియర్ నేత అమ్ములు మాట్లాడుతూ.. "మేము సాయం చేస్తేనే రోజా నిలబడ్డారు. ఆమె, ఆమె కుటుంబం నగరిని దోచుకున్నారు. ఆమె నోటి వల్లే రాష్ట్రంలో వైసీపీకి ఈ గతి పట్టింది. నోరు అదుపులో పెట్టుకోకపోతే సహించేది లేదు" అని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

## తమ ఊరికి రోడ్డు లేదన్న అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక...

- మొదటి పేజి తరువాయి

మండలం, హేమావతి పంచాయతీ పరిధిలోని తంబలహెట్టికి సరైన రోడ్డు మార్గం లేక గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను దీపిక ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ద ృష్టికి తీసుకెళ్లారు. ఆమె వినతిని స్వీకరించిన పవన్ కల్యాణ్, రోడ్డు వేయిస్తానని అక్కడికక్కడే హామీ ఇచ్చారు. ఆ హామీ ఇచ్చిన కొద్ది గంటల్లోనే పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. రోడ్లను పరిశీలించి నిర్మాణానికి సంబంధించిన అంచనాలను సిద్ధం చేశారు. హేమావతి నుంచి తంబలహెట్టి వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 3.2 కోట్లు, గున్నేహళ్లి నుంచి తంబలహెట్టి వరకు 5 కిలోమీటర్ల రోడ్డుకు రూ. 3 కోట్లు అవసరమని అధికారులు నివేదిక ఇచ్చారు. ఈ అంచనాలకు ఉప ముఖ్యమంత్రి వెంటనే ఆమోదం తెలిపి, మొత్తం రూ. 6.2 కోట్ల నిధులను మంజూరు చేశారు. అడిగిన వెంటనే హామీ ఇవ్వడమే కాకుండా, గంటల వ్యవధిలోనే నిధులు మంజూరు చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మరో వివాదంలో తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్

- మొదటి పేజి తరువాయి

ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, పెడుతున్న పోస్టులు రాజకీయంగా ప్రకంపనలు స ృష్టిస్తున్నాయి. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై చేసిన ఆరోపణల వివాదం ఇంకా చల్లారకముందే, ఆయన మరో కొత్త వివాదానికి తెరలేపారు. తాజాగా, విస్సన్నపేట మండల టీడీపీ అధ్యక్షుడు రాయల సుబ్బారావును టార్గెట్ చేస్తూ కొలికపూడి పెట్టిన వాట్సాప్ స్టేటస్ దుమారం రేపుతోంది. "నువ్వు దేనికి అధ్యక్షుడివి? పేకాట క్లబ్‌కా? కొండపర్వ గట్టు దగ్గర డే అండ్ నైట్ మ్యాచ్. పేకాట కోసం ఆఫీస్ పెట్టావంటే.. నువ్వు నిజంగా రాయల్" అంటూ ఆయన తన స్టేటస్‌లో ఘాటుగా విమర్శించారు. రాయల సుబ్బారావు, ఎంపీ కేశినేని చిన్ని వర్గానికి చెందిన వ్యక్తిగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే కొలికపూడి ఆయన్ను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. గతంలో ఎంపీ కేశినేని చిన్నిపై కొలికపూడి తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తనకు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించేందుకు చిన్ని డబ్బులు డిమాండ్ చేశారని, మాఫియాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ కావడంతో పార్టీ క్రమశిక్షణా సంఘం విచారణ జరుపుతోంది. ఈ కమిటీ ముందు హాజరై కొలికపూడి వివరణ కూడా ఇచ్చారు. పాత వివాదంపై క్రమశిక్షణా కమిటీ ఇంకా ఎలాంటి నిర?యం తీసుకోకముందే, కొలికపూడి మరోసారి సొంత పార్టీ నేతపై ఆరోపణలు చేయడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కొత్త వివాదంపై టీడీపీ అధిష్ఠానం ఎలా స్పందిస్తుందోనన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొంది.

### విశాఖను నాలెడ్జ్ ఎకానమీ

## హబ్‌గా తీర్చిదిద్దుతాం

- మొదటి పేజి తరువాయి

వైసీపీ నేతలు హాస్యాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. గత ఐదేళ్ల పాలనలో విశాఖను గంజాయి, ఫ్యాక్షనిజం కేంద్రంగా మార్చారని ఆయన ఆరోపించారు. కాగితాలపై పెట్టుబడులు చూపించి, నకిలీ పెట్టుబడిదారుల పేరుతో భూములు కేటాయించే ప్రయత్నాలు చేశారని మండిపడ్డారు. ఈ విధానాల వల్లే ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేశారనే విషయాన్ని వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలని సూచించారు. మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ మోడల్‌పై అసత్య ప్రచారం చేస్తూ కోటి సంతకాలు సేకరించడం రాజకీయంగా హాస్యాస్పదంగా ఉందని సుభాశ్ అన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట విమర్శలు చేయడం తగదని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి సభలో ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత తీసుకొచ్చామని మంత్రి వివరించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలోనే అందుబాటులోకి వస్తుందని, సీఎం చంద్రబాబు ప్రతి పెట్టుబడిని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివ ృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ప్రజలు సహించరని ఆయన స్పష్టం చేశారు.



పెన్ పవర్ డిసెంబర్ 13) :గౌరీ పరమేశ్వరుల పండుగ అనుపు కార్యక్రమం లో దేవన్ మహా విశాఖ నగర పాలక సంస్థ 87వ వార్డు కణితి కోలనీ లో గౌరీ పరమేశ్వరుల పండుగ అనుపు కార్యక్రమం లో వైస్సార్సీపీ గాజువాక సమన్యకర్త తిప్పల . శ్రీనివాస దేవన్ రెడ్డి పాలుగొన్నరు . అమ్మవారికి దర్శించుకొన్ని వీసిస్ట పూజాదికాలు నిర్వహించారు . 87వ వార్డు వైస్సార్సీపీ ప్రెసిడెంట్ . గోవింద్, బి. సి. సిల్. జనరల్ సెక్రటరీ ఎన్నేటి. రమణ,గాజువాక బీసీ సెల్ అధ్యక్షులు చిత్రాడ వెంకటరమణ,76వ వార్డు పరిశీలకులు ముద్దపు. దామోదరావు,వాణిజ్య విభాగం సెక్రటరీ దుగ్గపు. దానప్పలు, బొడ్డ. సన్యాసిరావు,గౌరీ సంఘము నాయకులు కాంద్రేగుల. కనకలక్ష్మి,ఆడారి. శ్రీను,అతికముశెట్టి. రవి, యస్. పెంటరావు, మళ్ళీ.రాము,శరగడము. శ్రీను, అతికాముశెట్టి. శ్రీను,అల్లా. కేసావా,నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్ ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# 38 హైస్కూళ్ల క్రీడా మైదానాల అభివృద్ధికి నిధులు



* స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, పెన్ పవర్ డిసెంబర్ 13) :**చదువుతో పాటు క్రీడలు, శారీరక ద ృఢత్వం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎంతో అవసరమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శనివారం నర్సీపట్నం డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలను శివపురం బాలికల రెసిడెన్షియల్ కళాశాల ప్రాంగణంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

?ఈ సందరరేగా జరిగిన సభలో స్పీకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థుల సంక్షేమం కోసం రెండు కీలక వరాలను ప్రకటించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడా ప్రమాణాలను పెంచేందుకు, తన మిత్రుల సహకారంతో సి.ఎస్.ఆర్ నిధుల కింద నియోజకవర్గంలోని 38 హైస్కూళ్లకు ఒక్కో పాఠశాలకు రూ. 5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిధులతో ఆయా పాఠశాలల్లో క్రీడా మైదానాలను అభివృద్ధి చేసి, పిల్లలకు అవసరమైన వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడా సదుపాయాలను కల్పించాలని సూచించారు. వచ్చే రెండు మూడు నెలల్లో ఈ నిధులు అందుతాయని హామీ ఇచ్చారు. ?అలాగే క్రీడలు జరుగుతున్న శివపురం బాలికల కళాశాల మైదానానికి వెళ్లేందుకు సరైన రహదారి లేక ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని గమనించిన స్పీకర్ తక్షణమే తారు రోడ్డు నుండి కాలేజీ లోపల కెనాల్ వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వర్షాకాలంలో బురద సమస్య లేకుండా, విద్యార్థులకు మరియు సిబ్బందికి ఈ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. స్పీకర్ తన ప్రసంగంలో మాట్లాడుతూ 1983లో తాను తొలిసారి ఎమ్మెల్యే అయినప్పుడు నర్సీపట్నంలో డిగ్రీ కాలేజీ కూడా లేదని, ఎన్టీఆర్ గారి సహకారంతో డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, ఐటీఐ మరియు నర్సింగ్ కాలేజీలను తీసుకువచ్చి నర్సీపట్నాన్ని విద్యా కేంద్రంగా మార్చానని గుర్తు చేసుకున్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు నేడు సింగపూర్, లండన్, అమెరికా వంటి దేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని, అది తనకు ఎంతో సంత ృప్తిని ఇస్తుందని తెలిపారు. చదువు మనిషిని ఎక్కడికైనా తీసుకువెళుతుందని, ఆస్తులు పోయినా చదువు మనతోనే ఉంటుందని హితవు పలికారు.

?పాఠశాలల్లో ప్రతిరోజూ ఉదయం అరగంట పాటు విద్యార్థులకు యోగా నేర్పించేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, మాజీ కౌన్సిలర్ పైల గోవిందు, 12 మండలాలకు చెందిన ఎంఈఓ లు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధే సీ.ఎం చంద్రబాబు లక్ష్యం

* విశాఖ ఉత్తరంలో ఇళ్ల పట్టాల పంపిణీలో
* మంత్రి డా.డోలా స్వామి



**విశాఖ, పెన్ పవర్ డిసెంబర్ 13:**రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని విశాఖ జిల్లా ఇన్‌చార్జి మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. శనివారం విశాఖ ఉత్తర నియో జకవర్గంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుతో కలిసి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ%ొ% సెంటు భూముల్లో ఆప్షన్-3 గృహాల స్వాధీన పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు చేసిన కృషి అభినందనీయ మన్నారు. ప్రస్తుతం ఇళ్ల పట్టాలు అందుకుంటు న్న ప్రాంతాలు కూడా భవిష్యత్తులో అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయు డు కృషి చేస్తున్నారని, విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్‌మెంట్‌పై ఇప్పటికే తొమ్మిది జిల్లాల కలెక్టర్లతో సమావేశం నిర్వహించారన్నా రు. గత వైసీపీ ప్రభుత్వం కేంద్రం మంజూరు చేసిన ఇళ్లను కూడా పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణానికి అదనపు సహాయం అందిస్తోందని తెలిపారు. ఎస్సీ, బీసీలకు రూ.50 వేల చొప్పున, ఎస్టీలకు రూ.75 వేల చొప్పున, అత్యంత వెనుకబడిన వర్గాలకు రూ.లక్ష చొప్పున సాయం చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నామని, వృద్ధాప్య పింఛన్లు రూ.200 నుంచి రూ.2 వేలకు, ఆపై రూ.4 వేలకు పెంచిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడిదేనన్నారు. గతంలో పింఛన్ రూ.1000 పెంచడానికి ఐదేళ్లు పట్టిందని గుర్తు చేశారు. ఆడపడుచులకు 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని, 'దీపం-2' పథకం కింద ప్రతి ఇంటికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అన్నా క్యాంటీన్లలో కేవలం రూ.5కే భోజనం అందిస్తు న్నామన్నారు. 'తల్లికి వందనం' పథకం కింద ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఆరుగురు పిల్లలున్న కుటుంబాలకు కూడా లబ్ధి చేకూ రిందన్నారు. భవిష్యత్తులో ఎస్సీ, బీసీ కుటుం బాల ఇళ్లపై సోలార్ విద్యుత్ వ్యవస్థలు ఏర్పా టు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోం దని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం ముందుకు సాగు తోందని మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

# కోరమాండల్ డెడికేషన్ డే సందర్భంగా క్రికెట్ లీగ్

## విజేతగా బి.జి.ఎం. పాత్రుడు కాలనీ



**ములగాడ, పెన్ పవర్, డిసెంబర్ 13 :**
జీవీఎంసీ పరిధిలోని 58 వ వార్డులో కోరమాం డల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 'కోరమాండల్ డెడికేషన్ డే'ను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కోరమాండల్ చుట్టు పక్కల ఉన్న 18 గ్రామాల భాగస్వా మ్యంతో కోరమాండల్ క్రికెట్ లీగ్%-%2025ను విజయవం తంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 18 గ్రామాల జట్లు ఉత్సా హంగా పోటీపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల అనంతరం బి.జి.ఎం.పాత్రుడు కాలనీ టీం మరియు కోరమాండల్ కాంట్రాక్టు వర్కర్స్ టీం ఫైనల్‌కు చేరాయి. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన బి.జి.ఎం. పాత్రుడు కాలనీ టీం విజేతగా నిలిచింది.

విజేత జట్టుకు రూ.25,000/- నగదు బహు మతి, రన్నర్స్-అప్ జట్టుకు రూ.18,000/- నగదు బహుమతిను కోరమాండల్ సంస్థ ఇన్‌చార్జి అధ్యక్షులు కే. రంగనాయకులు మరియు కేవీవీవైఎస్ నారాయణ హెడ్. హెచ్.ఆర్ చేతుల మీదుగా అందజేశారు.

ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ఫైనల్‌కు చేరిన రెండు జట్ల ఆటగాళ్లతో పాటు, టోర్నమెంట్‌లో పాల్గొన్న ఇతర జట్ల ఆటగాళ్లు, నిర్వాహకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

కోరమాండల్ సంస్థ నిర్వహించిన ఈ క్రీడా కార్యక్రమం గ్రామాల మధ్య స్నేహబంధాలను మరింత బలపరిచిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# శ్రీ స్వామివారిని దర్శించిన సుధా నారాయణ మూర్తి



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 13 :** భారతీయ ప్రఖ్యాత విద్యావేత్త, రచయిత్రి, దాతృత్వవేత్త, ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు సుధా నారాయణ మూర్తి ఈ రోజు సింహాచలంలోని శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారి ఆలయానికి భక్తిశ్రద్ధలతో పాదయాత్ర చేశారు. ఈ ప్రత్యేక సందర్భంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత నేతృత్వంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి కంచి మూర్తి, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, వేద పండితులు, నాదస్వర మంగళధ్వనులు మరియు వేదమంత్రోచ్చారణలతో స్వాగతం ఘనంగా జరిగింది.

సుధా నారాయణ మూర్తి ఆలయంలోని విశిష్టమైన కప్పస్తంభంను ఆలింగనం చేసి, దానివల్ల కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం స్వామివారి దర్శనం చేసి, వేద పండితుల నుండి వేద ఆశీర్వచనాలు పొందారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సుజాత చేత శేష వస్త్రంతో సత్కరించి, ప్రసాదాలు అందజేయబడినందుకు సుధా నారాయణ మూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. వారు స్వామివారి దర్శన భాగ్యం పట్ల ఆత్మీయ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరియు ఆలయ సౌకర్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటా రవి, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మొత్తం వాతావరణం భక్తిమయంగా, సాంస్కృతిక పరంపరలకు సత్కారం పలికేలా సాగింది.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా



వైఎస్సార్‌సీపీ కోటి సంతకాల ఉద్యమం

**15 న విశాఖలో భారీ ర్యాలీ: జిల్లా అధ్యక్షుడు కేకే రాజు**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 13 :**వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి అన్ని నియోజకవర్గాల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందని జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె. రాజు అన్నారు. విశాఖపట్నం జిల్లా మద్దిలపాలెం, కృష్ణ కాలేజ్ రోడ్డులోని వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జిల్లా పార్టీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద 15న జరగనున్న కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను నేతలతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతు అన్ని వర్గాల ప్రజల నుంచి విస్తృత మద్దతు లభించ డంతో ఈ ఉద్యమం నిజమైన ప్రజా ఉద్యమం గా కొనసాగుతోందన్నారు. డిసెంబర్ 15వ తేదీ సోమవారం ఉదయం 9:30 గంటలకు విశాఖ పట్నం జిల్లా కేంద్రంలో జీవీఎంసీ ఎదురుగా ఉ న్న గాంధీ విగ్రహం నుంచి మద్దిలపాలెం సిఎం ఆర్ సెంట్రల్ జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వ హించి, సేకరించిన సంతకాల పత్రాలను వాహ నంలో తరలించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థా యిలో జరగనున్న ఈ కార్యక్రమాన్ని అత్యంత భారీగా, సమన్వయంతో నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన పిలు పునిచ్చారు. ఈ సమావేశంలో సమన్వయకర్త లు మళ్ల విజయ ప్రసాద్, వాసుపల్లి గణేష్ కుమార్, తిప్పల శ్రీనివాస్, దేవన్ రెడ్డి,మొల్లి అప్పారావు, శాసన మండలి సభ్యులు వరుదు కల్యాణి, పండుల రవీంద్రబాబు, మాజీ శాస న సభ్యులు తైనాల విజయకుమార్, చింతల పూడి వెంకట రామయ్య, డిప్యూటీ మేయర్ కటు మూరి సతీష్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస మాజీ మేయర్, జియాన్ శ్రీధర్ మాజీ డిప్యూటీ మేయర్, డా. సిఎంఈ జహీర్ అహ్మద్, పిన్నమరాజు సతీష్ వర్మ, పోతిన హనుమతరావు, రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి తాడి జగన్నాధ రెడ్డి, అలాగే జిల్లా, జోనల్, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, సోషల్ మీడియా నాయకులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి సమన్వయ సమావేశం

## డిసెంబర్ 15 సమావేశాన్ని జయప్రదం చేయాలి : మళ్ళ విజయ ప్రసాద్



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 13 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు మళ్ళ విజయ ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ పరిశీలకులు మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య సమక్షంలో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, వార్డు పార్టీ పరిశీలకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మళ్ళ విజయ ప్రసాద్ మాట్లాడుతూ వార్డు స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వార్డు పార్టీ పరిశీలకులు, వార్డు అధ్యక్షులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, వార్డు కమిటీలు మరియు బూత్ కమిటీల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రతి వార్డులో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కలసి పనిచేసే వాతావరణం ఏర్పడేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ నెల డిసెంబర్ 15వ తేదీన జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరిగే సమావేశం మరియు అనంతరం సీఎంఆర్ సెంట్రల్ వరకు నిర్వహించనున్న ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే, డిసెంబర్ 21న మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ప్రతి వార్డులో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వచ్చే ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీవీఎంసీ జీవీఎంసీ ఎన్నికలు కూడా జరగనున్నాయని, అందుకే బూత్ కమిటీల ఏర్పాటు అత్యంత కీలకమని మళ్ళ విజయ ప్రసాద్ తెలిపారు. పార్టీలో నిజాయితీగా, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తప్పకుండా ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే పార్టీ డిజిటల్ బుక్ ద్వారా నాయకులు, కార్యకర్తల పనితీరును పార్టీ అధిష్టానవర్గం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. కాబట్టి బూత్ కమిటీల ఏర్పాటు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, నిజంగా పనిచేసే వారికి కమిటీల్లో స్థానం కల్పించాలని హితవు పలికారు.

ఈ సమావేశంలో జీవీఎంసీ 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణ్ రావు, 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వర రావు, మాజీ కార్పొరేటర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిల్లా కన్నబాబు, వార్డు అధ్యక్షులు, వార్డు పార్టీ పరిశీలకులు, రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, బూత్ కమిటీ నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

# పోషణ ట్రాకర్ బాల సంజీవిని మరింత వేగవంతం చేయడమే లక్ష్యం



విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 13 : ఆన్లైన్ ఆధారిత పోషణ ట్రాకర్ "బాల సంజీవిని" కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా, వేగంగా అమలు చేయాలనే లక్ష్యంతో అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో 5జి టెక్నాలజీతో కూడిన, ఒక్కోటి రూ.12వేల 500 విలువైన ఉచిత మొబైల్ ఫోన్లను అంగన్వాడీ కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ గణబాబు ముఖ్య అతిథిగా పాల్గొని, 62 మంది అంగన్వాడీ కార్యకర్తలకు ఉచిత మొబైల్ ఫోన్లను చేతుల మీదుగా అందించారు.

ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ బాలల పోషణ, గర్భిణీలు, పాలిచ్చే తల్లుల ఆరోగ్య వివరాలను ఆన్లైన్ ద్వారా సమర్థవంతంగా నమోదు చేసి పర్యవేక్షించేందుకు "బాల సంజీవిని" ఎంతో కీలకమని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని మరింత వేగంగా, పారదర్శకంగా సేవలందించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, 90వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, 91వ వార్డు అధ్యక్షులు నార్పిని సత్తిరాజు, 89వ వార్డు అధ్యక్షులు బొడ్డేటి విజయ్ కుమార్, 90వ వార్డు అధ్యక్షులు అరుణ్, పట్నాల అరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం అందిస్తున్న ఈ సాంకేతిక సహకారం వల్ల బాలల ఆరోగ్య పర్యవేక్షణ మరింత మెరుగుపడి, సంక్షేమ పథకాలు ప్రజలకు వేగంగా అందనున్నాయని కార్యక్రమానికి హాజరైన నాయకులు అభిప్రాయపడ్డారు.

# చెరలో ఉన్న మత్స్యకారులపై కూటమి నిర్లక్ష్యం



* బాధిత కుటుంబాలకి రూ. 45,000 లు, రైస్ బ్యాగ్లు అందజేత
* చెర నుండి విడుదలయ్యే వరకు అండగా ఉంటాం

**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 13:**బంగ్లాదేశ్ లో చిక్కుకుపోయిన నెల్లిమర్ల కు చెందిన 9 మంది మత్స్యకారుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే రూ.5లక్షలు
నష్టపరిహారం ఇచ్చి ధైర్యం, భరోసా కల్పించాలని మాజీ ఎమ్మెల్యే, దక్షణ వైసీపీ సమన్వయ కర్త వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో 9 మత్స్యకార బాధిత కుటుంబాలకు వాసుపల్లి గణేష్ కుమార్ సొంత నిధులతో ఒక్కో కుటుంబానికి రూ.5000లు చొప్పున రూ.45,000లు అందించడంతో పాటు 25 కేజీల రైస్ బ్యాగ్ ను ఇచ్చి దాత ృత్వం చాటుకున్నారు. సాధక బాధలు తెలిసిన తోటి మత్స్యకారుడిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్ననన్నారు. మిత్ర దేశంలో బందీగా ఉన్నవారిని విడిపించడానికి చంద్రబాబుకి మా మత్స్యకారులంటే నిర్లక్ష్యమా? చేతకాని తనమా? అని వాసుపల్లి సూటిగా ప్రశ్నించారు. వైసీపీ హయంలో శత్రుదేశంలో బంధిగా ఉన్న 20మంది మత్స్యకారులను పాకిస్తాను చెర నుండి విడిపించి ఫ్లైట్ లో తీసుకుని వచ్చి.. తీసుకువచ్చి ఒక్కో కుటుంబానికి రూ.5లక్షలు తక్షణ సాయం అందించిన మత్స్యకార పక్షపాతి జగన్ మోహన్ రెడ్డి అని వాసుపల్లి గుర్తుచేశారు. కనీసం నెల్లిమర్ల జనసేన ఎంఎల్ఏ నిస్సిగ్గగా మాటాడటం సరికాదన్నారు. జనసేన అదినేత పవన్ కళ్యాణ్ అసలు మత్స్యకారులు ఇంత కష్టంలో ఉంటే కనీసం నోరుమెదపక పోవడం సిగ్గుచేటు అన్నారు. కూటమి లో ఉన్న భాగస్వామ్యం గా ఉన్న బీజేపీ కేంద్ర మంత్రికి చంద్రబాబు ఒక ఫోన్ చేస్తే సమస్య కదిలిఉండేది. కనీసం వారిపై కదలిక లేకపోవడం చంద్రబాబు మత్స్యకారులపై చిన్న చూపుకి నిదర్శనం అన్నారు. 950 కిలోమీటర్లు తీర ప్రాంతం ఉన్న మనకీ ఎందుకింత దౌరాగ్యేమన్నారు. బోర్డర్ దాటకుండా అలెర్ట్ చేసే అడ్వాన్స్ టెక్నాలజీ మనదేశంలోని మాత్రమే లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైన మత్స్యకారులకు మౌలిక వసతులతో పాటు ఇటువంటివి పునరావృతం కాకుండా కేంద్రం వారికి అండగా నిలవాలన్నారు.

జగన్మోహన్ రెడ్డి ద్వారా 9మంది మత్స్యకార కుటుంబాలకి న్యాయం జరిగేలా వైసీపీ అండగా ఉంటుందని వాసుపల్లి స్పష్టం చేశారు. చెర నుండి విడుధలయ్యే వరకు వారికి రేషన్ కూడా అందిస్తాననని వాసుపల్లి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏరినమ్మ గుడి చైర్మన్ లండ రమణ, జిల్లా జనరల్ సెక్రటరీ గంగళ్ల రామరాజు, జిల్లా సెక్రటరీ బొడ్డు ఆనంద్, బర్రి కొండలరావు, 37 వార్డ్ ప్రెసిడెంట్ ఆకుల యెషు, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ గుంటూ ఆనంద్, చోడిపిల్లి శివ, వాసుపల్లి ధనరాజు, జిల్లా వాలంటరీ విభాగం వైస్ ప్రెసిడెంట్ దూడ అప్పారావు, జిల్లా బీసీ సెల్ సెక్రటరీ దూడ తాతారావు, చేపల నూకరాజు(బుడ్డి ),వేణు, కంటుముచ్చు సాగర్,చేపల ప్రసాద్,చేపల సతీష్,30 వ వార్డ్ మహిళా ప్రెసిడెంట్ సూరని రాము,దూడ అప్పలరాజు, 38 వ వార్డ్ ప్రెసిడెంట్ గురజాపు రవి,39వ వార్డ్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్,స్టేట్ మేధావుల విభాగం సెక్రెటరీ ఈతలపాక విజయ్, చేపల రాజు,సారిపిల్లి అరుణ,చింతకాయల వాసు జిల్లా సౌత్ మత్స్యకారులు నాయకులు పాల్గొన్నారు

## 15వ తేది పాడేరులో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలి

* వైసిపి వాణిజ్య విభాగ నియోజకవర్గ అధ్యక్షులు వనపల రాజేష్



**గూడెం కొత్త వీధి, పెన్‌పవర్, డిసెంబర్ 13:**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పాడేరు జిల్లా కేంద్రంలో ఈ నెల 15న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న భారీ ర్యాలీని విజయవంతం చేయాలని వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్ పిలుపునిచ్చారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా పూర్తైన నేపథ్యంలో ఈ ర్యాలీ జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని మండల వైస్ ఎంపీపీలు, వైఎస్ఆర్సీపీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ రాష్ట్ర%--%జిల్లా%--%నియోజకవర్గల నాయకులు, కార్యకర్తలు, అభిమానులను కోరారు.మెడికల్ రంగాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిగా దెబ్బతీసిందని విమర్శించారు.ఆరోగ్యశ్రీ నిధులు సకాలంలో జమ చేయకపోవడంతో ఎంతోమంది నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీ లను ప్రైవేటీకరించటం వల్ల ఎంతోమంది వైద్య విద్యకు దూరమవుతున్నారని అన్నారు. కూటమి నాయకులు కళ్ళు తెరిచేలా భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వైసిపి నాయకులు తప్పకుండా దాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## లక్కీ షాపింగ్ మాల్ ప్రారంభం

* ముఖ్య అతిథి సినీ నటి అనసూయ



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 13:**విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం పరిధి ప్రకాశ రావు పేట లో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీ షాపింగ్ మాల్ ను శనివారం ప్రముఖ సినీ నటి అనసూయ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో
ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణ బాబు,
భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాస రావు డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రెడ్డి, పైడా విద్యా సంస్థల అధినేత కృష? ప్రసాద్ సి ఎం ఆర్ అధినేత మావూరి వెంకట రమణ లక్కీ శాపింగ్ మాల్ అధినేతలు స్వామి, శ్రీనివాస్, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## 15న పాడేరులో వైసీపీ ర్యాలీ జయప్రదం చేయాలి

* వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, డిసెంబర్ 13:**ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు పాడేరులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు వైసీపీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరిప్రసాద్ తెలిపారు.వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, అల్లూరి జిల్లా పార్టీ అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు సూచనలతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జీకే వీధి మండలంలోని అన్ని పంచాయితీల నుంచి భారీగా పార్టీ శ్రేణులు పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ర్యాలీ అనంతరం ఈ నెల 18న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర గవర్నర్‌ను కలిసి, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సేకరించిన కోటి సంతకాల ప్రతులను అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి పంచాయితీ నుంచి 50 మంది చొప్పున పాడేరుకు రావాలని సూచించారు. ఈ మేరకు వైసీపీ జీకే వీధి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ఉపాధ్యక్షులు వంతల అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వంతల చంటిబాబు, వైసిపి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి నారాయణరావు, నాయకులు కొర్ర గౌతమ్, మచ్చల భాను తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఎకనామిక్ రీజియన్‌తో ఉత్తరాంధ్రకు స్వర భవిష్యత్

* విజనరీ చంద్రబాబు నాయుడి దూరదృష్టికి నిదర్శనం
* జగన్ హయాంలో రాష్ట్రం అధోగతి..విజనరీ లీడర్ చంద్రబాబు పాలనలో అభివృద్ధి పునఃప్రారంభం
* టీడీపీ రాష్ట్ర అధ్యక్షు du పల్లా శ్రీనివాసరావు



**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 13** విశాఖపట్నం అంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రత్యేకమైన అభిమానం మాత్రమే కాదు రాష్ట్ర ఆర్థిక భవిష్యత్తును నిర?యించే కేంద్రబిందువుగా భావించే దూరద ృష్టి ఉందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు తొమ్మిది జిల్లాలను అనుసంధానిస్తూ ఏర్పాటు చేసిన విశాఖ ఎకనామిక్ రీజియన్ ఉత్తరాంధ్ర సమగ్ర అభివ ృద్ధికి చరిత్రాత్మక మలుపని పేర్కొన్నారు.
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన విశాఖ ఎకనామిక్ రీజియన్ తొలి స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం అభివ ృద్ధి ప్రయాణానికి బలమైన పునాది అని పల్లా కితాబు నిచ్చారు . సీఎం స్వయంగా ఏరియల్ సర్వే నిర్వహించి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక మంత్రులతో ప్రత్యేక స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం పాలనా నిబద్ధతకు నిదర్శనమన్నారు. వచ్చే నెలలో వైజాగ్ బీచ్ ఫెస్టివల్ నిర్వహణతో విశాఖకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు మరింత పెరుగుతుందని అన్నారు .
సుమారు 36 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర?ంలో విస్తరించిన విశాఖ ఎకనామిక్ రీజియన్, నీతి ఆయోగ్ లక్ష్యాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఈ రీజియన్ పరిధిలో ఏడూ గ్రోత్ సెక్టర్లు, 49 కీలక ప్రాజెక్టులు అమలులోకి రానున్నాయని, 2031 నాటికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష నిర్వహించి పనుల పురోగతిని క్షుణ?ంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.2019%--%2024 మధ్య జగన్‌మోహన్ రెడ్డి నేత ృత్వంలో రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధ్వంసకర పాలన సాగిందని తీవ్రంగా విమర్శించారు. ఐటీ కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమివేయడం, అభివ ృద్ధి స్థానంలో కూల్చివేతలకే పరిమితమైన పాలన జరగడం వైసీపీ వైఫల్యానికి నిదర్శనమన్నారు. పేదల కోసం 5 రూపాయలకే భోజనం అందించిన అన్న క్యాంటీన్లను కూడా మూసివేయడం ఆ పాలనలోని అమానుషత్వాన్ని చూపిస్తుందని అన్నారు. రాజకీయాలు పక్కన పెట్టి అభివ ృద్ధికి సహకరించాల్సిన సమయంలో వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని పల్లా ఆరోపించారు.
విశాఖకు రైల్వే జోన్ రావడం, ప్రైవేటీకరణ అవుతుందనే అపోహాలు స ృష్టించిన స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచే కాకుండా రాష్ట్రం నుంచీ నిధులు కేటాయించడం కూటమి ప్రభుత్వ క ృషి ఫలితమని పల్లా తెలిపారు. ఐటీ సంస్థలకు తక్కువ ధరకు భూములు కేటాయిస్తున్నారని విమర్శలు చేసే వారు గతాన్ని గుర్తు చేసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర అభివ ృద్ధి కోసం ఎకరం భూమిని ఒక రూపాయికే కేటాయించిన చరిత్ర ఉందని స్పష్టం చేశారు. అభివ ృద్ధి కోసం తక్కువ ధరకు భూములు కేటాయించడం కొత్త కాదని అన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇటీవల చోటుచేసుకున్న కన్వేయర్ బెల్ట్ ఘటనలపై విచారణ కొనసాగుతోందని, నివేదికల ఆధారంగా కొన్ని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పల్లా తెలిపారు. వాస్తవాలు త్వరలోనే బయటకు వస్తాయని, ఎవరైనా బాధ్యులుగా తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో ప్రభుత్వం ముందువరుసలో ఉంటుందని, యాజమాన్యం, కార్మికులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైతే విజిలెన్స్ విచారణ చేపట్టి, సమర్థవంతమైన అధికారులను నియమించి స్టీల్ ప్లాంట్‌ను బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు.విధ్వంసకర వైసీపీ పాలనతో అధోగతిపాలైన ఆంధ్రప్రదేశ్‌ను, విజనరీ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు దూరద ృష్టితో మళ్లీ అభివ ృద్ధి పథంలో నిలిపామని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. స్వరా?ంధ్ర%--%2047 లక్ష్యాలను కచ్చితంగా సాధించి, విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను రాష్ట్ర ఆర్థిక ఇంజిన్‌గా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.

## ఏ యు సెంటెనరీ అలుమ్ని మీట్‌లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా , విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విషు కుమార్ రాజు

**గాజువాక :పెన్ పవర్ , డిసెంబర్ 13** ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఏ యు సెంటెనరీ అలుమ్ని మీట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర?గా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ముగ్గురు విశిష్ట అలుమ్నిలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.
సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన సీనియర్ అలుమ్నిగా గాజువాక ఎమ్మెల్యే, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పల్లా శ్రీనివాసరావు ని, సాగునీటి శాఖలో చీఫ్ ఇంజినీర్‌గా సేవలందించిన బి . బ్రహ్మనయ్య ని, విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే, ఎస్‌వీసీ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ పి. విషు? కుమార్ రాజుని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర?గా వారి సేవలను సభాప్రాంగణం ఘనంగా ప్రశంసించింది.
అనంతరం సభను ఉద్దేశించి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రా యూనివర్సిటీ దేశానికి గొప్ప ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, పరిపాలనాధికారులను అందించిన ప్రతిషా‘త్మక విద్యాసంస్థగా నిలిచిందన్నారు. ముఖ్యంగా సివిల్ ఇంజినీరింగ్ విభాగం రాష్ట్ర మౌలిక వసతుల అభివ ృద్ధికి వెన్నెముకగా మారిందని పేర్కొన్నారు. అలుమ్ని -- వర్సిటీ అనుబంధం బలపడితే విద్యార్థులకు పరిశ్రమలతో అనుసంధానం పెరిగి ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని తెలిపారు.
గత జగన్ రెడ్డి హయాంలో విశ్వవిద్యాలయాల స్వతంత్రత దెబ్బతిన్నదని విమర్శించారు. 2019 నుంచి 2024 మధ్య కాలంలో ఆంధ్రా యూనివర్సిటీ వంటి ప్రతిషా‘త్మక విద్యాసంస్థల్లో కూడా రాజకీయాలను ప్రవేశపెట్టి అకడమిక్ వాతావరణాన్ని కలుషితం చేశారని మండిపడ్డారు. విద్యాలయాలు జ్ఞానం, పరిశోధనకు కేంద్రాలుగా ఉండాల్సి ఉండగా, పార్టీ రాజకీయాల ప్రభావానికి లోనవడం రాష్ట్ర విద్యా ప్రతిష‘కు తీరని నష్టం చేసిందన్నారు.దీనికి భిన్నంగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం మళ్లీ విద్యా సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని పల్లా స్పష్టం చేశారు. విద్యను రాజకీయాల నుంచి పూర్తిగా వేరు చేసి, అకడమిక్ స్వతంత్రతకు గౌరవం ఇస్తూ, విద్య–నైపుణ్య–ఉపాధి అనుసంధానానికి స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని ప్రశంసించారు. విశ్వవిద్యాలయాల ప్రతిష‘ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత పెంచే దిశగా ఆయన తీసుకుంటున్న నిర?యాలు రాష్ట్ర భవిష్యత్తుకు పునాదిగా నిలుస్తాయన్నారు.
యువత శాస్త్రీయ ద ృక్పథం, నైతిక విలువలతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని పల్లా సూచించారు. విజనరీ నాయకుడైన చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య ద్వారా ఉపాధి స ృష్టే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీ శతాబ్ది వేడుకలు కేవలం ఉత్సవం మాత్రమే కాకుండా, విద్యా విలువల పునరుద్ధరణకు దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించారు.




## భూ సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాదం వితరణ



**గాజువాక:పెన్ పవర్ ,డిసెంబర్ 13** జీవీఎంసీ 65వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేత ృత్వంలో భోనోజి తోట వాస్తవ్యులు క ృషా?రావు, శ్రీదేవి, లీలా మాధవి, లీల మనోహర్, కల్పవల్లి వారి కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయంతో అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు చేతులు మీదుగా అన్న ప్రసాదం వితరణ జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామిని కొలిచిన వారికి కోరిన కోరికలు ఏడు వారాలు స్వామివారి దీక్షలు చేసి స్వామి వారి దీక్ష చేసినవారికి స్వామివారి నిదర్శనం ఉంటుందని అన్నారు. ఉత్తరాంధ్ర గాజువాక నియోజకవర్గంలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వరస్వామి ఆలయం ఇది ఒక్కటే స్వామివారిని ఏడు వారాలు దీక్షపుని స్వామి వారిని నిష్టగా పూజలు చేసే దీక్ష విరమించుకొని మనసులో కోరికలు ఏమైతే ఉన్నవా స్వామి వారికి చెప్పుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల 16వ తేదీ నుండి ధనుర్మాసం ప్రారంభం కావున 16వ తేదీ మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుండి సుదర్శన నరసింహ హోమం నిర్వహించబడును అని నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు,గొరుసు రామలక్ష్మి, సంమింగి గోవిందా, సమ్మిడి ఆనంద్,పద్మ , సావిత్రమ్మ, నాగమణి,కాంతమ్మ, చిన్నములు, మంగమ్మ, చిట్టమ్మ, ధనలక్ష్మి, భాగ్య, ఉషారాణి మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీ రాష్ట్ర బి సి సెల్ కార్యదర్శి గా సత్యాల సాగరిక



**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 13:**వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగా కమిటీలో విశాఖ తూర్పు నియోజకవర్గం 13 వార్డు నుండి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా సత్యాల సాగరిక ను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తరాలు జారీ చేసింది.ఈ మేరకు జిల్లా అధ్యక్షులు కేకే రాజు,తూర్పు నియోజకవర్గ సమన్యకర్త మొల్లి అప్పారావు,లకు ఈ సందర?గా ధన్యవాదాలు తెలియజేశారు.
గతంలో బి సి సెల్ నగర అధ్యక్షురాలుగా నియమించిన అధిష్టానం ఈ దఫా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నియమించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నానని,పార్టీ నియమ నిబంధన ప్రకారం పార్టీ అభివ ృద్ధికి పార్టీ విజయానికి కట్టుబడి ఉంటానని,అందరికీ సమైక్యపరిచి పార్టీ ఇచ్చిన బాధ్యతను బాధ్యతాయుతముగా నెరవేరుస్తానని ఆమె అన్నారు.

# జగన్మోహన్ రెడ్డి ని కలిసిన పతివాడ దంపతులు



**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు:13** వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని తాడేపల్లి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి క ృతజ్ఞతలు తెలియజేసిన పదో వార్డ్ అధ్యక్షుడు పతివాడ కనకరాజు.వెంకటలక్ష్మి దంపతులు.రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి గా వెంకటలక్ష్మిని ఇటీవల ప్రకటించిన సందరరేగా పార్టీ రీజనల్ కో- ఆర్డినేటర్ మాజీ మంత్రి కురసాల కన్నబాబు, శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ,రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు వరుదు కళ్యాణి, జిల్లా పార్టీ అధ్యక్షులు కె. కె.రాజు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు కు క ృతజ్ఞతలు తెలియచేశారు.ఈ సందరరేగా పతివాడ దంపతులు మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు పార్టీ అధిష్టానం మాపై ఉంచిన బాధ్యతలను అన్ని విధాలుగా అహర్నిశలు కష్టపడి ,పార్టీ ఉన్నతికి క ృషి చేస్తామని తెలియచేశారు. వారి వెంట వారి అధ్యక్షుడు నియోజవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు.తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలలుగా బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ లేక సప్పర్ల వాసుల ఇబ్బందులు

* సిగ్నల్ పునరుద్ధరించాలని అధికారులకు ముక్కలి మహేష్ విజ్ఞప్తి



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,డిసెంబర్ 13:**గూడెం కొత్త వీధి మండలంలోని సప్పర్ల, చట్రాపల్లి, ఎస్. కొత్తూరు గ్రామాలకు గత ఆరు నెలలుగా బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉమ్మడి జిల్లా టీడీపీ మాజీ కార్యదర్శి ముక్కలి మహేష్ తెలిపారు. మొబైల్ సిగ్నల్ లేకపోవడంతో అత్యవసర సమాచార మార్పిడికి, ఆన్లైన్ సేవలకు, విద్యార్థుల చదువులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల ప్రజల సమస్యను గుర్తించి వెంటనే చర్యలు తీసుకుని సప్పర్ల ప్రాంతానికి బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ అందేలా అధికారులు క ృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కించే భీమన్న, కొర్ర బలరాం, పూజారి లక్ష్మణ్, కొర్ర భాస్కర్తో పాటు ఎస్. కొత్తూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలు



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, డిసెంబర్ 13:** జీలుగుమిల్లి గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు పాస్టర్ బి ఎజ్రా శాస్త్రి, నిర్మల శాస్త్రి ఆధ్వర్యంలో గ్రేస్ మందిర్ యూత్ వారు శుక్రవారం రాత్రి స్థానిక రైస్ మిల్ ఆవరణలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పర్వదినం ప్రేమ శాంతి సేవ భావాలకు ప్రతీక అని అన్నారు .సువార్త ప్రసంగికురాలు బ్లేస్సి వెస్లీ క్రీస్తు పుట్టుకను గూర్చి లోక రక్షకుడు ఏసయ్యా అని క్రీస్తు ద్వారానే మోక్ష మార్గం అని ఆమె అన్నారు. బి ఏజ్ర శాస్త్రి, నిర్మల శాస్త్రిలు ఏసుక్రీస్తు నామము ఎంతో గొప్పదని కొనియాడారు. చిన్నారులు క్రీస్తు జన్మదినాన్ని అన్యజనులకు తెలియపరిచేలా న ృత్యాలు ప్రదర్శించారు. అనంతరం క్రిస్మస్ గీతాలను వినిపించారు. సమీప గ్రామాల నుండి వేలమంది విశ్వాసులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, జిలుగుమిల్లి సర్పంచ్ సిరి జగదాంబ, వీరభత్తుల ధనుంజయరావు, కొప్పుల సత్యనారాయణ ,యు పి ఎఫ్, యూపీఏ సేవకులు, తెలంగాణ సేవకులు, విశ్వాసులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి విశేష స్పందన



* మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్న ప్రజలు
* కూటమి ప్రభుత్వ విధివిధానాలను ప్రశ్నిస్తున్న ప్రజలు
* తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు

**విశాఖ తూర్పు,పెన్ పవర్,డిసెంబరు13:** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు చేపట్టిన ప్రజా ఉద్యమం విజయవంత మైందని,దానిలో భాగంగా తూర్పు నియోజకవర్గంలో, సమన్వయకర్త మొల్లి అప్పారావు, నాయకత్వంలో, వార్డు కార్పొరేటర్లు, సమన్వయకర్తలు,నియోజకవర్గ రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ నాయకులు,వార్డు నాయకులు,మహిళా కార్యకర్తలు,సీనియర్ కార్యకర్తలు సహాయ సహకారాలతో 83500 పైగా సంతకాలు సేకరించడం జరిగినదని,తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారిని అభినందించి, సన్మానించడం జరిగిందని,,రాష్ట్ర పార్టీ ఆదేశాలు మేరకు,రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయే ముగింపు కార్యక్రమంలో భాగంగా,సోమవారం 15 వ తారీఖున,విశాఖ జివిఎంసి గాంధీ బొమ్మ నుంచి మద్దిలపాలెం తెలుగుతల్లి విగ్రహం వరకు జరగబోయే భారీ ర్యాలీలో,ప్రతీ వార్డు నుంచి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతం చేయడానికి నియోజకవర్గజిల్లా రాష్ట్ర నాయకులు బాధ్యతలు చేపట్టాలని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మువ్వల లక్ష్మి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పల్లా దుర్గారావు, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ మాజీ చైర్మన్ పేర్ల విజయచందర్,వార్డు అధ్యక్షులు పీతల గోవింద్, పతివాడ కనకరాజు,ముగడ రమేష్,మొల్లి హేమంత్, సత్యాల వెంకట్,కణితి మరియదాసు,చొల్లంగి నాగేశ్వరరావు,నీలారెడ్డి,ఉమ్మిడి కళ్యాణ్,యనమరెడ్డి కుమార్ రెడ్డి,మధుపాడ రవి,బూస రమణారెడ్డి,రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి, రాష్ట్ర బిసి విభాగం ఉపాధ్యక్షులు కంట్రెడ్డి రామన్న పాత్రుడు,రాష్ట్ర బిసి విభాగం కార్యదర్శి చొక్కర శేఖర్,రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం ప్రధాన కార్యదర్శి నీలాపు కాళిదాసు రెడ్డి,జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు బోని శివరామక ృష?,జిల్లా సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడు బోండా ఉమామహేశ్వరరావు, జిల్లా ఇంటలెక్చువల్ ఫారం అధ్యక్షుడు దేవరకొండ మార్కండేయులు,రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి పతివాడ వెంకటలక్ష్మి మరియు నియోజకవర్గంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు వార్డు నాయకులు పాల్గొన్నారు.సమావేశం అనంతరం పార్టీ పదవులలో నియమితులైన కె.సంధ్య,ఎం.వి.ఎన్ మూర్తి,వనము వరలక్ష్మి,నక్క అప్పలకొండ,సాడి గణేష్ లను సాలువతో సత్కరించారు.

## ఆర్.వి నగర్ పిహెచ్సికి అంబులెన్స్ అందుబాటులోకి రావడం శుభ పరిణామం

వైసిపి నాయకులు అరికట్ల ఆంజనేయులు (అంజి)



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, డిసెంబర్ 13:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని ఆర్.వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ తిరిగి అందుబాటులోకి రావడం స్థానిక ప్రజలకు శుభ పరిణామమని వైసిపి నాయకులు అరికట్ల ఆంజనేయులు (అంజి) తెలిపారు.ఆర్.వి నగర్ పిహెచ్సికి చెందిన అంబులెన్స్ గత కొంతకాలంగా మరమ్మత్తుల కారణంగా సేవలకు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రికి తరలించడంలో పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించిన స్థానిక వైసిపి నాయకులు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్కు నవంబర్ 6వ తేదీన వినతి పత్రం సమర్పించి ఆర్.వి నగర్ పిహెచ్సికి అంబులెన్స్ మంజూరు చేయాలని కోరారు.అనంతరం పలు సందరాల్లో పత్రికా ప్రకటనల ద్వారా అంబులెన్స్ అవసరాన్ని అధికారుల ద ృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన అధికారులు మరమ్మత్తులకిచ్చిన అంబులెన్స్ను పూర్తిగా బాగు చేయించి తిరిగి సేవలకు అందుబాటులో ఉంచారు. దీంతో ఆర్.వి నగర్ పిహెచ్సిలో అంబులెన్స్ కొరత తీరడంతో అత్యవసర రోగులకు ఊరట లభించింది.ఈ సందరరేగా వైసిపి నాయకులు అరికట్ల ఆంజనేయులు మాట్లాడుతూ, అంబులెన్స్ను తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చిన అధికారులకు పిహెచ్సి పరిధిలోని ప్రజల తరఫున క ృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులు సహకరించాలని ఆయన కోరారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి జనసైనికులు చొరవ చూపాలి

* వెలమ కార్పోరేషన్ డైరక్టర్ సూర్యచంద్ర

**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 13) :**ప్రజాసమస్యలపై జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి చురుకుగా పనిచేయాలని జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్, వెలమ కార్పోరేషన్ డైరక్టర్ రాజాన సూర్యచంద్ర అన్నారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలోని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో నాలుగు మండలాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా సూర్యచంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపాలన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్త ృతంగా తీసుకువెళ్లాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని తెలిపారు. జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపాలిటీ ఎన్నికలను ద ృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే సన్నద్ధంగా ఉండాలన్నారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, వైస్ ఎంపిపి ఇన్నం రమణ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, సీనియర్ నాయకులు మీసాల సత్యనారాయణ, యర్రంశెట్టి పాపారావు, వెంకటేశ్వరస్వామి ఆలయ డైరెక్టర్ వాసు, వర్రె నరసింహం, మాకవరపాలెం యూత్ అధ్యక్షులు ఎస్.ఎస్.కుమార్, పరవాడ బాబురావు, అబ్బానాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## యువతకు ఉపాధి కల్పించడమే ఆంధ్రప్రదేశ్ టీడీపీ అధ్యక్షుడు ,ఏం యల్ ఏ లక్ష్యం



**గాజువాక :పెన్ పవర్ ,డిసెంబర్ 13 :**మెగా జాబ్ మేళా కార్యక్రమం విజయవంతం చేసిన. వివిధ కంపెనీల ప్రతినిధులకు. స్కిల్ డెవలప్మెంట్ అధికారులకు. సహకరించిన టిడిపి జనసేన బిజెపి ప్రతినిధులకు. అధికారులకు టి ఎస్ ఆర్ అండ్ టీబీకే కాలేజీ యాజమాన్యానికి పోలీస్ మరియు జీవీఎంసీ అధికారులకు పాత్రకేయులకు ధన్యవాదాలు

ప్రతిభవంతులైన నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం ధ్యేయం. గాజువాక శాసనసభ్యుడు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సౌజన్యంతో జరిగిన మెగా జాబ్ మేళాలో వెయ్యి మంది వరకు ఉపాధి అవకాశాలు పొందిన వారికి అభినందనలు తెలియజేస్తూ మెగా జాబ్ మేళా విజయవంతం ప్రతి ఒక్కరికి గాజువాక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదల శ్రీనివాస్ అధ్యక్షతన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి లక్ష్మి,65వ వార్డు టిడిపి అధ్యక్షుడు రట్టి వాసు గాజువాక నియోజకవర్గం టిడిపి నాయకులు. మొలకపల్లి పెంటయ్య, బుట్ట ప్రకాష్, శ్రీనివాస్ పట్నాయక్, వీయ్యపు అప్పలరాజు , గంగరాజు, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ గళం విప్పాలి

* జిల్లా వైసీపీ కోశాధికారి, దామనపల్లి సర్పంచ్ కుందేరు రామకృష



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, డిసెంబర్ 13:**ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందని జిల్లా వైసీపీ కోశాధికారి, దామనపల్లి సర్పంచ్ కుందేరు రామక ృష? అన్నారు.ప్రజలు స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 15న జిల్లాస్థాయిలో పాడేరులో నిర్వహించనున్న ర్యాలీ ద్వారా ప్రజలు తమ గళం విప్పి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని, దీనిని ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని ఆయన అన్నారు. ఈ నెల 15న పాడేరులో నిర్వహించే భారీ ర్యాలీకి ప్రజలు, వైసీపీ శ్రేణులు స్వఛ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బిజెపి కిసాన్ మోర్చా అల్లూరి జిల్లా అధ్యక్షుడుగా కదుళ్ళ శ్రీనివాసరావు నియామకం



**చింతపల్లి పెన్ పవర్ డిసెంబర్ 12:-** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అల్లూరి జిల్లా అధ్యక్షుడిగా కదుళ్ళ శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకొని, నిరంతరం పార్టీ అభివ ృద్ధి కి అంకిత భావంతో పనిచేస్తూ, మన్య ప్రాంతంలో పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలను ఆ పార్టీ గుర్తించింది. దీంతో ఆయనను భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అల్లూరి జిల్లా అధ్యక్షుడిగా నియమించింది. ఇదిలా ఉండగా భారతీయ జనతా పార్టీ లో ఆయన అందించిన సేవలకు గుర్తింపుగా గతంలో చింతపల్లి మండల అధ్యక్షుడిగా, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యునిగాను నియమించింది. ఆ పదవులలో రాణించిన ఆయనను గుర్తించిన పార్టీ, అల్లూరి జిల్లా అధ్యక్షురాలు మఠం శాంతి కుమారి ప్రతిపాదించిన మీదట ప్రస్తుతం ఆయనను బిజెపి కిసాన్ మోర్చా అల్లూరి జిల్లా అధ్యక్షుడిగా నియమించింది. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ సామాన్య కార్యకర్త గా పార్టీలో చేరి, సిద్ధాంతాలకు కట్టుబడి అంకితభావంతో పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన తనను, పార్టీ గుర్తించిందన్నారు. ఈ క్రమంలో. జిల్లా అధ్యక్షుడుగా తన పై మరింత బాధ్యత పెరిగిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పార్టీలో ఉన్న నాయకుల సూచనలతో, మన్య ప్రాంతంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా క ృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సందరరేగా బిజెపి, రాష్ట్ర, జిల్లా నాయకులకు, మండల నాయకులు అభినందనలు తెలిపారు

# శృంగవరపుకోటలో విజయవంతంగా జాతీయ లోక్ అదాలత్



**450 కేసులకు రాజీ పరిష్కారం**

**శృంగవరపుకోట, పెన్ పవర్, డిసెంబరు 13 :** స్థానిక శృంగవరపుకోట పట్టణంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ అత్యంత విజయవంతంగా ముగిసింది. స్థానిక కోర్టు ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన ఈ లోక్ అదాలత్‌లో మొత్తం 450 కేసులను రాజీ మార్గంలో పరిష్కరించారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌కు శృంగవరపుకోట జూనియర్ సివిల్ జడ్జి కుమారి బి.కనకలక్ష్మి ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. ప్రజలకు న్యాయం సులభంగా, వేగంగా అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు కేసులు స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కారమయ్యాయి. కోర్టు సిబ్బంది కె. శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం, ఈ లోక్ అదాలత్‌లో పది సివిల్ కేసులు, నాలుగు వందల నలభై క్రిమినల్ కేసులు కలిపి మొత్తం 450 కేసులు రాజీ ద్వారా పరిష్కారమయ్యాయి.

దీని వల్ల న్యాయస్థానాలపై ఉన్న కేసుల భారాన్ని తగ్గించడంతో పాటు, వాదిదారులకు సమయం, ఖర్చు రెండూ ఆదా అయ్యాయి. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి జి. అప్పలనాయుడు పాల్గొని, లోక్ అదాలత్ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది చురుకుగా పాల్గొని కేసుల పరిష్కారానికి సహకరించారు. లోక్ అదాలత్ ద్వారా న్యాయ ప్రక్రియ సులభతరం అవుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తులు సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుతాయని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

## కోటి సంతకాల ఉద్యమ ర్యాలీకి భారీగా తరలిరావాలి

- దక్షిణంలో 4 వేల మంది సమీకరణ లక్ష్యం: వాసుపల్లి గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 13 :**వైయస్ఆర్సీపీ జిల్లా స్థాయి ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న కోటి సంత కాల ఉద్యమ ర్యాలీని విజయవంతం చేయాలని, దక్షిణ నియోజకవర్గం నుంచి బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి నేతల వరకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు.

శనివారం సాయంత్రం ఆసీలమెట్ట వైయస్ఆ ర్సీపీ కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా వాసుపల్లి మాట్లాడుతూ, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షుడు కేకే రాజు నేత ృత్వం లో చేపట్టనున్న ఉద్యమ కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.డిసెంబర్ 15వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటలకు జివిఎం సీ గాంధీ విగ్రహం నుంచి మద్దిలపాలెం జంక్షన్‌లోని తెలుగు తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిం చనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని నియో జకవర్గాల నుంచి సేకరించిన కోటి సంతకాల ప్రతులను వాహనంలో తరలిస్తూ ఈ ర్యాలీ సాగుతుందన్నారు.పేదలు, మధ్యతరగతి విద్యార్థుల కోసం నాడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన 17 ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లే చంద్రబాబు నేత ృత్వంలోని కూటమి ప్రభు త్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాల్సిన అవసరం ఉందని వాసు పల్లి పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన పెంచు తూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.దక్షిణ నియోజకవర్గం నుంచి సుమారు 4,000 మంది ప్రజలను సమీకరిం చి ర్యాలీని విజయవంతం చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షు లు, రాష్ట్ర%--%జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సింహాచలంలో జస్టిస్ శుభేందు సమంతకి ఘన స్వాగతం



**సింహాచలం, పెన్ పవర్, డిసెంబర్ 13 :** ఉత్తరాంధ్ర పుణ్యక్షేత్రం, సింహాచల గిరిలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం లో ఈ శనివారం ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవనీయ న్యాయమూర్తి జస్టిస్ శుభేందు సమంత మరియు వారి కుటుంబ సభ్యులకు ఘన స్వాగతం పలికారు. అలయ అధికారులు, అర్చకులు మరియు వేద పండితులు ఆలయ సంప్రదాయాల ప్రకారం గౌరవ న్యాయమూర్తిని ఆహ్వానించి, ప్రత్యేక పద్ధతులలో స్వాగతం చేశారు. ఆలయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ, పర్యవేక్షణ అధికారి బి.సత్య శ్రీనివాస్, ప్రధాన అర్చకులు మరియు వేద పండితులు సభలో పాల్గొన్నారు.

జస్టిస్ శుభేందు సమంత మొదట ఆలయ చరిత్రలో విశిష్టమైన కప్పస్తంభం ను ఆలింగనం చేసి, మొక్కులు తీర్చారు. అనంతరం, శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం, ఆలయ వేద పండితులు గౌరవ న్యాయమూర్తి మరియు వారి కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనాలు ఇవ్వగా, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ మరియు పర్యవేక్షణ అధికారి బి.సత్య శ్రీనివాస్ స్వామివారి ఫోటో మరియు ప్రసాదాలను భక్తిపూర్వకంగా అందజేశారు. న్యాయమూర్తి జస్టిస్ శుభేందు సమంత దర్శనం వారి ఆధ్యాత్మిక అనుభూతికి గొప్ప ఆనందాన్ని ఇచ్చిందని, అలాగే ఆలయ అధికారులు కల్పించిన సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. సింహాచలం దేవస్థానం, పుణ్యక్షేత్రంలో ఇలాంటి ఉత్సవం ద్వారా భక్తులకు స్ఫూర్తి కలిగించడమే కాక, ఆధ్యాత్మిక విలువలను అందించడంలో నిరంతరంగా కృషి చేస్తోంది.

## కుటుంబానికి సామాజిక సహాయం చేసిన డీకే ఫౌండేషన్ చైర్మన్ దొడ్డి కిరణ్



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 13 :** గ్రేటర్ మహా విశాఖపట్నం పరిధిలోని 89వ వార్డు, కొత్తపాలెం ప్రాంతానికి చెందిన వాసుపల్లి సత్య మహిళా కుటుంబాన్ని ఆదర్శనీయంగా ఆదుకోవడానికి ఇటీవల ఒక సామాజిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కింద వారికి నెలవారీ రేషన్ సరుకులు అందజేసి, కుటుంబాన్ని ఆర్థికంగా మరియు సామాజికంగా డీకే ఫౌండేషన్ చైర్మన్, సపోర్ట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వై.ఎస్.ఆర్.సి.పి స్టేట్ యూత్ వింగ్ జనరల్ సెక్రటరీగా ఉన్న దొడ్డి కిరణ్, 89వ డికె ఫౌండేషన్ చైర్మన్‌గా ఇస్తూ, వ్యక్తిగతంగా కుటుంబాన్ని నేరుగా సహాయం చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు సాయి రేవంత్ సహా ఇతర పార్టీ నేతలు పాల్గొని, కార్యక్రమ విజయవంతం కాగలరాని ధృవీకరించారు. ఈ చర్య ద్వారా స్థానిక సమాజంలో సామాజిక బాధ్యత మరియు పౌర సహాయం పై ప్రత్యేకమైన సందేశం ఇచ్చారు. కుటుంబం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం ద్వారా, ప్రభుత్వ మరియు సామాజిక సంస్థల మధ్య సమన్వయం అవసరాన్ని మరింత స్పష్టంగా చాటింది.

## అనకాపల్లి జిల్లాలో ఘనంగా డ్రగ్-ఫ్రీ టుమారో అవగాహన విద్య ఎక్స్‌పో



**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 13 :** మాదక ద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పరవాడ మండలం వెన్నెలపాలెం లోని బండారు అప్పలనాయుడు ఫంక్షన్ హాల్‌లో "డ్రగ్ ఫ్రీ టుమారో ఎవర్నెస్ మరియు ఎడ్యుకేషన్ ఎక్స్పో కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పరవాడ పోలీస్ సబ్ డివిజన్ సమన్వయంతో ఘనంగా నిర్వహించారు. ఈ ఎక్స్‌పోలో పరవాడ, అచ్యుతాపురం, ఎలమంచిలి, రాంబిల్లి, మునగపాక, సబ్బవరం మండలాల నుంచి 64 పాఠశాలలు, కళాశాలల నుంచి 500 మందికి పైగా విద్యార్థులు, అలాగే 100 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కలిగించేలా 150కి పైగా సృజనాత్మక మోడల్స్‌ను ప్రదర్శించడం విశేషంగా నిలిచింది.

**స్టాళ్లను సందర్శించిన జిల్లా ఎస్పీ..**

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఎక్స్‌పోలోని ప్రతి స్టాల్‌ను స్వయంగా సందర్శించి, విద్యార్థుల ఆలోచనలు, సందేశాలు, సృజనాత్మకతను ఆసక్తిగా పరిశీలించారు. మేము డ్రగ్స్‌కు దూరంగా ఉంటాం%౫% మా స్నేహితులను కూడా దూరంగా ఉంచుతాం%౫% మేమే డ్రగ్-ఫ్రీ జనరేషన్" అంటూ విద్యార్థులు వ్యక్తపరిచిన ధైర్యవంతమైన అభిప్రాయాలు, జిల్లా పోలీసులు చేపడుతున్న అవగాహన కార్యక్రమాల విజయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. సభను ఉద్దేశించి ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ "సే ఎస్ టు లైఫ్ – సే నో టు డ్రగ్స్" అనే నినాదాన్ని యువత తమ జీవిత ధ్యేయంగా మార్చుకోవాలని సూచించారు. డ్రగ్స్ చిన్న సరదాగా ప్రారంభమై భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఏదైనా తెలిసిన వెంటనే 112 లేదా 1972 నంబర్లకు తెలియజేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.

**సందేశాత్మక స్కిట్లు ప్రత్యేక ఆకర్షణ..**

విద్యార్థులు ప్రదర్శించిన రెండు సందేశాత్మక స్కిట్లు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య, ఆర్థిక, కుటుంబ, సామాజిక నష్టాలను కళ్లకు కట్టినట్లు చూపించాయి. ప్రదర్శించిన మోడల్స్‌లో విద్యార్థుల సామాజిక బాధ్యత, ఆలోచనా శక్తి, సృజనాత్మకత స్పష్టంగా కనిపించాయి.

**ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు..**

ఉత్తమ అవగాహన మోడల్స్‌ను ప్రదర్శించిన పది విద్యా సంస్థలకు ఎస్పీ నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. రాంబిల్లి లోటస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రథమ బహుమతి రూ.10వేలు, పరవాడ

సుమేధ విద్యానికేతన్ ద్వితీయ బహుమతి రూ.9వేలు, అచ్యుతాపురం కిట్స్ జూనియర్ కాలేజ్, స్కూల్ కి తృతీయ బహుమతి రూ.8వేలు, పరవాడ ఏబిఎస్ స్కూల్ చతుర్థ బహుమతి రూ.5వేలు, కన్సోలేషన్ బహుమతులు రూ.3వేలు చొప్పున ఎస్టి మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఎలమంచిలి జడ్పీ గర్ల్స్ జూనియర్ కాలేజీ, లంకెలపాలెం

ప్రతిమ విద్యానికేతన్, మునగపాక ప్రతిభ స్కూల్, సబ్బవరం, జడ్పీహెచ్ స్కూల్ అచ్యుతాపురం.

**పోలీస్ మరియు ఈగల్ సమన్వయం ప్రశంసనీయం..**

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్ కీలక పాత్ర పోషించారని అధికారులు తెలిపారు. ఎస్పీ ఆలోచనను కార్యరూపంలోకి తీసుకురావడంలో ఆయన పర్యవేక్షణ ప్రశంసనీయం. అలాగే పరవాడ సీఐ ఆర్. మల్లికార్జునరావు, అచ్యుతాపురం సీఐ ఆర్.వి.వి.ఎస్.ఎస్. చ. శేఖర్ రావు, రాంబిల్లి సీఐ సిహెచ్. నర్సింగరావు, సబ్బవరం సీఐ జి. రామచంద్రరావుల సహకారం అభినందనీయం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డ్రగ్స్ వ్యతిరేక సంస్థ ఈగల్ కు చెందిన సీఐలు టి.కల్యాణి, చ.ధనుంజయ నాయుడు రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న డ్రగ్స్ నిర్మూలన చర్యలు, పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్ నిర్మూలనలో పోలీస్ శాఖ మరియు ఈగల్ సంస్థల సమన్వయం కీలకమని వారు తెలిపారు. మొత్తంగా ఈ ఎక్స్‌పో అనకాపల్లి జిల్లాను డ్రగ్-ఫ్రీగా తీర్చిదిద్దే దిశగా ఒక కీలక ముందడుగుగా అధికారులు పేర్కొన్నారు. ఎస్పీ తుహిన్ సిన్హా చేతుల మీదుగా ఉత్తమ ప్రదర్శనలకు బహుమతుల ప్రదానం చేశారు.

## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కుటుంబ సభ్యులే హత్య

- మిస్టరీని ఛేదించిన కశింకోట పోలీసులు
- రూ1.08 కోట్ల క్లెయిమ్ కోసం రోడ్డు ప్రమాదంగా నాటకం



**అనకాపల్లి, కశింకోట, పెన్ పవర్, డిసెంబర్ 13 :** స్థానిక అనకాపల్లి జిల్లా కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న అనుమానాస్పద మరణ ఘటనకు సంబంధించి పోలీసులు సంచలన నిజాలను వెలుగులోకి తెచ్చారు. తొలుత రోడ్డు ప్రమాదంగా నమోదైన ఈ ఘటన వాస్తవానికి ఇన్సూరెన్స్ డబ్బుల కోసం కుటుంబ సభ్యులే పథకం వేసి చేసిన హత్యగా దర్యాప్తులో తేలింది. కశింకోట పోలీసులు లోతైన విచారణ చేపట్టి, సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా, సీసీటీవీ ఫుటేజ్, టవర్ డంప్ వంటి ఆధారాల ఆధారంగా ఈ కేసును ఛేదించారు. ఈ కేసులో మొత్తం నలుగురు నిందితులను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

**నిందితుల వివరాలు..**

1 సుంకరి అన్నవరం (42), మేస్త్రీ, కొత్తపల్లి గ్రామం, ూ 2 అగ్రహారపు తాతాజీ (49), కూలీ, పెరంటలపాలెం గ్రామం, ూ 3 సుంకరి జ్యోతి ప్రసాద్ (19), కూలీ, కొత్తపల్లి గ్రామం, ూ 4 భీముని నానాజీ (38), ఎల్.ఐ.సి. ఏజెంట్, మెల్లిపాక జగన్నాధపురం గ్రామం.

**మృతుడి వివరాలు..**

కుర్రు నారాయణమూర్తి (54), తండ్రి మాలి బాబు, నివాసం కొత్తపల్లి గ్రామం, కశింకోట మండలం, అనకాపల్లి జిల్లా.

**నేరానికి ప్రేరణ..**

ప్రధాన నిందితుడు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయి ఉండటంతో, అప్పులు తీర్చుకునేందుకు మృతుడి పేరుమీద అనేక ఇన్సూరెన్స్ పాలసీలు చేయించాడు. మృతుడిని హత్య చేసి, ఆ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి ఇన్సూరెన్స్ కంపెనీల నుంచి భారీ మొత్తం క్లెయిమ్ చేయాలని కుట్ర పన్నినట్టు పోలీసులు వెల్లడించారు.

**మృతుడి పేరుమీద తీసుకున్న ఇన్సూరెన్స్ పాలసీలు..**

ఎల్ఐసి పాలసీలు రూ.5 లక్షలు, పోస్టాఫీస్ ఇన్సూరెన్స్ రూ.8 లక్షలు, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ (ఆక్సిడెంట్) రూ.40 లక్షలు, హెచ్డిఎఫ్సి లైఫ్ ఇన్సూరెన్స్ రూ.20 లక్షలు, శ్రీరామ్ లైఫ్, జనరల్ ఇన్సూరెన్స్ రూ.10 లక్షలు, బజాజ్ అలయాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షలు, సాగర్ సిమెంట్ కంపెనీ జిపిఏ పాలసీ రూ.20 లక్షలు. మొత్తం క్లెయిమ్ చేయాలని పథకం వేసుకున్న మొత్తం సుమారు రూ.1.08 కోట్లు.

**నేర విధానం..**

ఘటన రోజు నిందితులు మృతుడిని పథకం ప్రకారం ఒంటరిగా తీసుకెళ్లి దాడి చేసి తీవ్ర గాయాలు కలిగించారు. అనంతరం మృతుడి మోటార్ సైకిల్‌ను రోడ్డుపై ఉంచి, తెలియని వాహనం ఢీకొన్నట్లుగా చూపిస్తూ ఈ హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారు. కుటుంబ సభ్యులు, పోలీసులను తప్పుదారి పట్టించేందుకు కావాలనే ఈ నాటకం వేసినట్టు దర్యాప్తులో వెల్లడైంది.

**కేసు గుర్తింపు..**

శవ పంచనామా మరియు పోస్ట్‌మార్టం అనంతరం మృతుడికి వచ్చిన గాయాల స్వభావంపై కశింకోట పోలీసులకు అనుమానం ఏర్పడింది. అలాగే కుటుంబ సభ్యుల కదలికలు, ప్రవర్తనపై కూడా పోలీసులు గమనించారు. సాంకేతిక ఆధారాల విశ్లేషణతో పాటు నిందితులను విచారించగా, వారు నేరాన్ని అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు.

**పోలీసుల అభినందన..**

ఈ క్లిష్టమైన కేసును అత్యంత వేగంగా ఛేదించిన కశింకోట పోలీసులను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి అభినందించారు. ప్రస్తుతం ఈ కేసులో నిందితులపై చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని కశింకోట స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.

## మూడు పురిల్లులు దగ్ధం రూ.18 లక్షల ఆస్తి నష్టం



**పద్మనాభం,పెన్ పవర్, డిసెంబర్ 13 :**పద్మనాభం మండలంలోని అయినాడు గ్రామ పంచాయతీ పరిధిలో యాత్‌పేట వీధిలో మంగ ళవారం మధ్యాహ్నం కరెంట్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మూడు పురిల్లులు దగ్ధమయ్యాయి. వ్యవసాయ పనుల కోసం కుటుంబ సభ్యులు బయటకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది.గ్రామానికి చెందిన చొక్కా కుమారి, గుడ అప్పన్న, గొడ్డు కృష్ణమ్మలకు చెందిన ఇల్లు పూర్తిగా కాలిపోయాయి. కట్టుబట్టలు తప్ప ఇం ట్లో ఉన్న నగదు, బియ్యం, బీరువాలు, బట్టలు తదితర సామగ్రి అంతా అగ్నికి ఆహుతైంది. కొత్త ఇల్లు నిర్మాణానికి ఉంచిన నగదు కలిపి మొత్తం రూ.18 లక్షల మేర నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు.సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. విష యం తెలుసుకున్న భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ కే.రామస్వామి నాయుడు, సర్పంచ్ అణుయులు మామిడి శివ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామల, వీఆర్వో తదితరులు సంఘటన స్థలాన్ని సందర్శించారు.

## అంగనవాడి టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ

అంగనవాడి టీచర్లను ప్రశంసించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 13 :** స్థానిక విశాఖ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయంలో గోపాలపట్నంలో అంగనవాడి టీచర్లకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు అంగనవాడి కేంద్రాల్లో సేవలను మరింత మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధిలో అంగనవాడి టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. వారి పనిని మరింత సులభతరం చేసేందుకు, డిజిటల్ సాంకేతికతను వినియోగంలోకి తీసుకువచ్చే భాగంగా ఈ మొబైల్ ఫోన్లను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల వివరాలను వేగంగా నమోదు చేయడం, సమాచారం వెంటనే పంపించడం వంటి పనులకు ఈ ఫోన్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డ్ కార్పొరేటర్లు దాడి వెంకట రమేష్, బొమ్మిడీ రమణ పాల్గొని, అంగనవాడి టీచర్ల సేవలను కొనియాడారు. అలాగే కూటమి నేతలు నారిపిన్ని సత్తిరాజు, బొడ్డేటి విజయ్, పట్నాల అరుణ్ కుమార్ పాల్గొని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. అంగనవాడి టీచర్లు, ఆయాలు ఈ సందర్భంగా మాట్లాడుతూ, తమ అవసరాలను గుర్తించి మొబైల్ ఫోన్లు అందించిన ప్రభుత్వానికి, ముఖ్యంగా గణబాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ పనితీరు మరింత మెరుగుపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# విశాఖలో కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణానికి టెండర్ల ఆహ్వానం

**అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నియంత్రణలో నిర్వహణ**

**అనకాపల్లి, పెన్ పవర్, డిసెంబర్ 13 :** విశాఖపట్నం రేంజ్ పరిధిలోని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో అత్యాధునిక సదుపాయాలతో కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణానికి సంబంధించి టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ టెండర్ ప్రక్రియ అనకాపల్లి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా నియంత్రణలో నిర్వహించబడుతోంది. డీఐజీ కార్యాలయంలో నిర్మించనున్న కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఫర్నిచర్‌తో పాటు అన్ని ఆధునిక సాంకేతిక సదుపాయాలతో సమగ్రంగా నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ పనుల నిర్వహణకు నమోదిత సివిల్ కాంట్రాక్టర్ల నుంచి మాత్రమే సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు స్పష్టం చేశారు.



ఈ నిర్మాణ పనులకు ప్రభుత్వం అంచనా వేసిన వ్యయం మొత్తం రూ.యాభై లక్షల రూపాయలగా నిర్ణయించబడింది. టెండర్ డాక్యుమెంట్లను పొందడం మరియు పూర్తి చేసిన టెండర్లను దాఖలు చేయడానికి చివరి తేదీగా 2025 డిసెంబర్ 15ని నిర్ణయించారు. అదే రోజు మధ్యాహ్నం 3:00 గంటల వరకు టెండర్లు స్వీకరించబడతాయని తెలిపారు. స్వీకరించిన టెండర్లను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు తెరవనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. టెండర్ పత్రాలు సీల్డ్ కవర్‌లో సమర్పించాల్సి ఉండగా, కవర్‌పై స్పష్టంగా "టెండర్ ఫర్ కన్స్ట్రక్షన్ ఆఫ్ కమాండ్ కంట్రోల్ సెంట్రల్ డిఐజి ఆఫీస్ విశాఖపట్నం" అని సూపర్‌స్క్రైబ్ చేయాలని సూచించారు. టెండర్లను ది సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, అనకాపల్లి జిల్లా చిరునామాకు పోస్ట్ ద్వారా లేదా ప్రత్యక్షంగా సమర్పించవచ్చని తెలిపారు. ఈ టెండర్‌కు సంబంధించిన అదనపు సమాచారం కోసం 98492 40203 నంబర్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాలు అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణంతో విశాఖపట్నం రేంజ్ పరిధిలో పోలీసు వ్యవస్థ మరింత సాంకేతికంగా బలోపేతం అవుతుందని, శాంతి భద్రతల నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# సంపద సృష్టి మాటలకే పరిమితం



- 18 నెలల్లో రికార్డు స్థాయి అప్పులు
- 'ఆరోగ్యాంధ్ర'ను 'అప్పులాంధ్ర'గా మార్చారు బొత్స సత్యనారాయణ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్,డిసెంబర్ 13 :** ఆరోగ్యంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను టీడీపీ కూటమి ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే 'అప్పులాంధ్ర ప్రదేశ్' గా మార్చిందని మండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ తీవ్రస్థాయిలో విమర్శించారు. విశాఖపట్నం క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం 18 నెలల్లోనే రూ.2,66,175 కోట్ల అప్పు చేసిందని ఆరోపించారు.గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పుల్లో దాదా పు 80 శాతం మేరను ఈ ప్రభుత్వం ఏడాదిన్నర లోనే చేసిందని ఆయన గుర్తు చేశారు. అయితే అప్పట్లో రెండేళ్లు కోవిడ్ వంటి తీవ్రమైన సంక్షోభ పరిస్థితులు ఉన్నాయని, అయినప్పటికీ సంక్షే మ పథకాలు ఎక్కడా ఆగలేదన్నారు. వైఎస్సార్ సీపీ హయాంలో దాదాపు రూ.2.70 లక్షల కోట్లు డీబీటీ రూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.ఇంత భారీగా అప్పు లు చేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం ఆ డబ్బును ఎక్కడ ఖర్చు పెట్టిందో చెప్పలేక నోరు మెదపడం లేదని బొత్స దుయ్యబట్టారు. సంపద సృష్టిస్తామన్న వారు అప్పుల మీదే అప్పులు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కొత్త సంక్షేమ పథకం లేకపోయినా ఇంత అప్పు ఎందుకు అవసరమైందని నిలదీశారు. అప్పట్లో రాష్ట్రం శ్రీలంక, బంగ్లాదేశ్ అవుతుందంటూ దుష్ప్ర చారం చేసిన వారే ఇప్పుడు అదే పరిస్థితిని తీసుకువస్తున్నారా? అని ప్రశ్నించారు.సంపద సృష్టి మాటలకే పరిమితం చెత్త నుంచే సంప ద సృష్టిస్తామంటూ గొప్ప గొప్ప హామీలు ఇచ్చా రని, కానీ 18 నెలల్లో వాటి ఆచరణ ఎక్కడా కనిపించలేదన్నారు. భవిష్యత్తు మద్యం అమ్మ కాల ఆదాయాన్ని తాకట్టు పెట్టి మరీ అప్పులు తెస్తున్న పరిస్థితి దారుణమని వ్యాఖ్యానిం చారు.గతంలో అప్పులు ప్రజలకు మేలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అప్పులు చేసినా అవి నేరుగా ప్రజలకు ఉపయోగపడేలా సంక్షేమ పథకాల రూపంలో అమలయ్యాయని చెప్పారు. పారదర్శకంగా నగదు బదిలీ చేయడం వల్ల కోవిడ్ కాలంలో కూడా ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగి, మార్కెట్‌లో నగదు చలామణి జరిగింద న్నారు. ప్రస్తుతం మాత్రం అప్పులు పెరుగుతు న్నా అవి ప్రజలకు చేరకపోవడంతో రాష్ట్ర ఆదా యం పడిపోతుందని, జీఎస్టీ వసూళ్లు తగ్గుతు న్నాయని పేర్కొన్నారు. 18 నెలల్లో ఒక్క కొత్త పెన్షన్ కూడా లేదు ఈ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదని బొత్స ఆరోపించారు. పెన్షన్ మొత్తాన్ని పెంచామంటూ ప్రచారం చేసిన ప్పటికీ, దాదాపు ఐదు లక్షల పెన్షన్లు కట్ చేశార ని తెలిపారు. నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ.1500 వంటి ఎన్నికల హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదని విమర్శించారు. క్షేత్రస్థాయిలో ప్రతి కార్యాలయంలో అవినీతి పెరిగిపోయిందని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. 18న గవర్నర్‌కు కోటి సంతకాలు కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజాభి ప్రాయ సేకరణ ద్వారా కోటికి పైగా సంతకాలు సేకరించామని బొత్స తెలిపారు. డిసెంబర్ 15న జిల్లాల నుంచి విజయవాడకు వాటిని తరలిం చి, 18న సాయంత్రం 4 గంటలకు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గవర్నర్‌కు అందజేయనున్నట్లు ప్రకటించారు.అభివృద్ధి పేరుతో భూముల దానం మీడియా ప్రశ్నలకు స్పందిస్తూ, ఎకనా మిక్ జోన్ల వల్ల నిజంగా అభివృద్ధి వస్తే స్వాగ తిస్తామని, కానీ మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపించాలని అన్నారు. ఐటీ సంస్థలకు రూపాయికి భూములు ఇవ్వడం, ప్రైవేట్ సంస్థలకు చౌకగా భూములు కేటాయించడం సరైన విధానమా? అని ప్రశ్నించారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? అంటూ మండలి విపక్షనేత నిలదీశారు.

ఈ సమావేశంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు, అనకాపల్లి పార్లమెంట్ సమన్వయకర్త బొడ్డెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 48వ వార్డులో సమస్య ఎక్కడ ఉంటే అక్కడ

**ప్రతిరోజు వార్డు ప్రజలకు అందుబాటులో పర్యటన చేస్తూ సమస్యలను పరిష్కారం చూపుతున్న గంకల**

**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 13**

48వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ గంకల కవిత అప్పారావు యాదవ్ ప్రత్యక్షమవుతున్నారు.గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం సమస్యల రహిత వార్డుగా 48వ వార్డును తీర్చే దిద్దడమే లక్ష్యంగా ఏర్పాటు చేసినట్టు గంకల కవిత అప్పారావు యాదవ్ తెలిపారు.48వ వార్డు ఇందిరా నగర్ -1,జై భారత్ నగర్ లో శనివారం స్థానికులతో కలిసి గంకల కవిత అప్పారావు యాదవ్ పర్యటించారు.వార్డును అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్లడమే గుడ్ మార్నింగ్ గంకల ధ్యేయమని పేర్కొన్నారు.ఇందిరా నగర్ -1,జై భారత్ నగర్ లో మరమ్మతులకు గురి అయిన కాలువలు,డ్రైనేజీలు,రోడ్లను పరిశీలించి త్వరలో వాటి స్థానంలో నూతన రోడ్లు,కాలువలు,డ్రైనేజీలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే అభివృద్ధి పనులకు టెండర్లు ముగిసాయని త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. వార్డులో గల ఇందిరా నగర్ -1,జై భారత్ నగర్ లో దట్టంగా పెరిగిపోయిన పిచ్చి మొక్కలు,చెట్ల కొమ్మలతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు,అభివృద్ధి పనులకు మరికొన్ని చోట్ల చెట్లు కొమ్ములు అడ్డంగా ఉన్నాయని గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో ఫిర్యాదు అందిందని జివిఎంసి సిబ్బంది, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బందితో కలిసి పేరుకుపోయిన చెత్త,పిచ్చి మొక్కలు,చెట్లు కొమ్మలను తొలగింపు చేపట్టారు.ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ 48వ వార్డులో గల ఇందిరా నగర్ -1,జై భారత్ నగర్ లో శనివారం స్థానికులతో కలిసి గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులపై పరిశీలించడం జరిగిందని, మరమ్మత్తులకు గురైన రోడ్లు, కాలువలు,డ్రైనేజీలు నిర్మాణాలకు ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని,త్వరలో పనులను ప్రారంభిస్తామని,వార్డు ప్రజలకు నూతన రోడ్లు,కాలువలు, మెట్లు,డ్రైనేజీలు నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగా వార్డులో పలుచోట్ల పిచ్చి మొక్కలు,కొమ్మలు పెరిగిపోయి వాటి వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతున్నాయని పిచ్చి మొక్కలు ఎక్కువగా పెరిగిపోవడం వల్ల దోమలు,కీటకాలు పెరిగి పలు వ్యాధులు ప్రబలుతున్నాయని ఫిర్యాదు అందిందని,అభివృద్ధి పనులకు మరికొన్ని చోట్ల చెట్లు కొమ్ములు అడ్డంగా ఉన్నాయని తక్షణమే జీవీఎంసీ,హార్టికల్చర్ సిబ్బందితో కలిసి వార్డులో పెరిగిపోయిన పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని పేర్కొన్నారు.గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంనకు విరామం అనేది లేదని గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో వచ్చిన ప్రతి పిర్యాదు పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు.గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం జరుగుతుందన్నారు.



వార్డ్ ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని అన్నారు.వార్డ్ ప్రజలు పిర్యాదు పట్ల,అభివృద్ధి కార్యక్రమాల కొరకు నిరంతరం శ్రమిస్తున్న వార్డ్ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు యాదవ్ కృషి పట్ల ఇందిరా నగర్ -1,జై భారత్ నగర్ గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఇందిరా నగర్ -1,జై భారత్ నగర్ ప్రజలు ఉన్నారు.

# జిల్లాలో స్క్రబ్ టైఫస్‌పై లేదు అపోహలు ఆ భయందోళన వద్దు

- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కే వెంకటేశ్వర రావు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 13:** జిల్లాలో స్క్రబ్ టైఫస్ లేదని , ఆ వ్యాధి పై ప్రజల్లో అపోహలు, అనవసర భయాందో ళనలు వద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డా. కె. వెంకటేశ్వర రావు తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో, కొన్ని పత్రికల్లో ప్రచురితం అవుతున్న వార్తలు నేపథ్యంలో ప్రజలకి అవగాహన కల్పించడం కోసం పలు వివరాలు వెల్లడించారు. జిల్లాలో ఇప్పటివరకు మూడు (3) స్క్రబ్ టైఫస్ కేసులు మాత్రమే గుర్తించామని , అవి కూడా సాధారణ ఆరోగ్య పరీక్షలలో భాగంగా నిర్ధారణ అయినవేనని డా. కె. వెంకటేశ్వర రావు తెలియ చేశారు. జిల్లాలో స్క్రబ్ టైఫస్ వ్యాప్తి పరిస్థితి లేదని ఆయన స్పష్టం చేశారు.

స్క్రబ్ టైఫస్ అంటూ వ్యాధి కాదని, ఇది జూనోటిక్ వ్యాధి అని ,ప్రధానంగా పొదలు, గడ్డి ప్రాంతాల్లో నివసించే నల్లి లార్వా (చిగ్గర్ మైట్స్) కాటు ద్వారా మనుషులకు సంక్రమిస్తుందని తెలిపారు. సాధారణ స్పర్శ, దగ్గు, తుమ్ము, మాట్లాడటం ద్వారా ఈ వ్యాధి వ్యాపించదని డా. కె. వెంకటేశ్వర రావు వివరించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండి, ప్రజల్లో అవగాహన కల్పించే దిశగా పలు ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తూ నివారణ చర్యలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నయాన్నారు. పంచాయతీ గ్రామాలు, కాలనీల్లో పరిసరాల పరిశుభ్రత, ఘన , సేంద్రియ వ్యర్థాల సక్రమ నిర్వహణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వ్యవసాయ పొలాలు, పొదలు, గడ్డి ప్రాంతాల్లో బుష్ క్లియరెన్స్, ఫీల్డ్ శానిటేషన్ చర్యలు చేపట్టి ఎలుకల నివాస ప్రాంతాల నిర్మూలన జరుగుతోందని, పశువుల షెడ్లు, గోదాముల్లో పరిశుభ్రతతో పాటు ఎలుకల నియంత్రణ చర్యలు అమలు చేస్తున్నట్లు డా. కె. వెంకటేశ్వర రావు తెలియ చేశారు.

గుర్తించబడిన మూడు స్క్రబ్ టైఫస్ కేసులూ ప్రస్తుతం స్థిరమైన ఆరోగ్య పరిస్థితిలో ఉన్నాయని, సకాలంలో చికిత్స అందడంతో వారు వేగంగా కోలుకుంటున్నారని తెలిపారు. స్క్రబ్ టైఫస్‌ను తొలిదశలో గుర్తిస్తే చికిత్స సులభమై పూర్తిగా నయం అవుతుందన్నారు.

ప్రజలు అనవసరంగా భయపడకుండా, ఐదు రోజులకు మించి జ్వరం కొనసాగితే లేదా శరీర నొప్పులు, తలనొప్పి, చర్మంపై నల్లటి మచ్చలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , లేదా ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. జిల్లాలో పరిస్థితిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు వదంతులు నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. వెంకటేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

## జీఎంసీ గాంధీ విగ్రహం నుంచి భారీ బైక్ ర్యాలీ చిన్న శ్రీను



**భీమిలి, పెన్ పవర్, డిసెంబర్ 13 :** ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే కూటమి ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల ఉద్యమం చేపట్టినట్లు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు చిన్న శ్రీను తెలిపారు. ఈ ఉద్యమంలో భాగంగా డిసెంబర్ 15వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు జీఎంసీ గాంధీ విగ్రహం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించ నున్నట్లు ఆయన ప్రకటించారు.వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, భీమిలి నియోజకవర్గం ఆనందపురం పార్టీ కార్యాల యంలో నియోజకవర్గ నాయకులతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విజయనగరం వైఎస్ఆర్సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్స న్ అయిన చిన్న శ్రీను హాజరై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన కుమార్తె సిరమ్మ కూడా పాల్గొన్నారు. సమావే శంలో చిన్న శ్రీను మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాలలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రైవేటీకరణ జరిగితే పేదలు, మధ్యతరగతి ప్రజలు నాణ్యమైన వైద్య సేవలకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో కోటి సంతకాల ఉద్యమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో భీమిలి నియోజకవర్గ పరిశీల కులు తైనాల విజయ్ కుమార్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వార్డు కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా నాయకులు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, డిసెంబర్ 13:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని విశాఖ నగర జనసేన పార్టీ అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృ ష్ణ శ్రీనివాస్ శనివారం భక్తిశ్రద్ధలతో దర్శించు కున్నారు. ఉదయం వీఐపీ ప్రారంభ సమయం లో స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు.స్వామివారి దర్శనానం తరం రంగనాయక మండపంలో పేద పండితుల ఆశీర్వచనం స్వీకరించిన ఎమ్మెల్యేకి తీర్థ ప్రసా దములు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి తిరుమలలో సామా న్య భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించబడుతున్నాయని తెలిపారు.

శ్రీవారి సేవలో పాల్గొనే భాగ్యం దక్కడం ఎంతో గొప్ప వరమని పేర్కొంటూ, భక్తులందరికీ స్వామివారి కృప ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.ద

## నేడు మిరియాల వెంకటరావు జయంతి ఉత్సవాలు



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 13:** మహోన్నత ఆశయాలతో కాపు కుల భీష్ముడు స్వర్గీయ మిరియాల వెంకటరావు 89 వ జయంతి వేడుకలను ఈనెల 14న సిరిపురం వుడా చిల్డ్రన్ ఏరినాలో నిర్వహిస్తున్నట్లు మిరియాల వెంకటరావు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కటారి అప్పారావు అన్నారు. ఈ సందర్భంగా శనివారం

డాబా గార్డెన్స్ వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్లో శనివారం ఆయన ట్రస్ట్ సభ్యులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మిరియాల

1939 డిసెంబర్ 25న రాజమండ్రిలో జన్మించిన ఆయన, ప్రకాశం జిల్లా నేపథ్యం కలిగినా విజయవాడలో ఎక్కువ కాలం గడిపారు. విద్యార్థి దశ నుంచే సామ్యవాద భావాలతో ఆకర్షితుడై, తర్వాత కాంగ్రెస్ పార్టీ వైపు మళ్లారు. ట్రేడ్ యూనియన్లలో రిక్షా కార్మికులు, ఫ్యాక్టరీ వర్కర్ల సంఘాల నేతగా పనిచేశారు.రాష్ట్రంలోని అత్యధిక జనాభా సాంద్రత కలిగిన కాపు కులంలో 27% ఎన్నో ఉద్యమాలు మిరియాల వెంకటరావు చేశారన్నారు. 1980 విజయవాడలో వంగవీటి మోహన్ రంగ రాజకీయంగా ఎదుగుతున్న దశలోఎంతో కీలకపాత్ర పోషించారు అన్నారు. ప్రభుత్వాలు ఏర్పరచాలన్న జనసాంద్రత కలిగిన కాపు కులస్తులు ఎంతో కీలకమయ్యారన్నారు. అప్పట్లో సామాజిక ఉద్యమాల్లో ఎన్నో కీలక పదవులు చేశారన్నారు. వారి అభ్యున్నత ఆయాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో హైదరాబాదులో ఫౌండేషన్ ఏర్పాటు చేసి వారి అభ్యున్నత ఆశయాలను. ఆయన శత జయంతి ఉత్సవాలు వచ్చిన వరకు ప్రతి ప్రాంతంలోని ప్రతి ఏడాదికి ఒక ప్రాంతంలో ఈ తరహా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.సామాజిక సేవలు కుల పెద్దలకు స్కాలర్‌షిప్‌లు, చదువుకు ఆర్థిక సహాయం అందించి అక్షరాస్యత పెంపొందించారు. కార్తీక వన సమారాధనలు, కల్యాణ మండలాల ద్వారా వెనుకబడిన కులాల సంబంధాలు బలోపేతం చేశారు. కాపు ప్రజాప్రతినిధులకు సన్మాన సభలు ఏర్పాటు చేసి ధైర్యం నింపారన్నారు.

డాక్ యార్డ్ కే టీ బి గౌరవ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ

ఈ నెల 14 నసిరిపురం వుడా చిల్డ్రన్ వేదికగా ఉదయం 10 గంటల నుంచి కూడా మిరియాల ఫౌండేషన్ నిర్వహించనుందన్నారు.శతాబ్ది ఉత్సవాలు జరిగే వరకు కూడా ఒక్కొక్క ప్రాంతంలో జరపాలని నిర్ణయించారన్నారు..ఈ కార్యక్రమం ను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలనీ పిలుపు నిచ్చారు. కార్యక్రమం లోసభ్యులు సంకు వెంకటేశ్వర రావు, మారిశెట్టి మురళి కుమార్ ..డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు . అధ్యక్షుడు బత్తుల చిరంజీవి,కోటపోతుల శ్రీనివాసరావు,, పసుపులేటి శేఖర్, కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ,పోటు మహేష్, సుబ్బు విశ్వనాథం, గాదె విజయ్ కుమార్ తదితరులు పాల్గున్నారు.

# ధర్మకార్యాలతో జన్మకు సార్థకత

శ్రమణపేయంగా ముగిసిన శ్రీ వెంకటేశ్వర వైభవ ప్రవచనం

నాలుగోరోజు ప్రవచనాల్లో డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ



**విశాఖ పెన్ పవర్ డిసెంబర్ 13:** ధర్మ కార్యాలతోనే మానవ జన్మకు సార్థకత చేకూరుతుందని ప్రవచననిధి డాక్టర్ ఆకెళ్ల విభీషణ శర్మ స్పష్టం చేశారు. ఎంవీపీ కాలనీ ఆరో సెక్టార్లోని భద్రం సామాజిక భవన ప్రాంగణంలో విశాఖపట్టణ రుషి పీఠం ఆధ్వర్యాన నాలుగు రోజుల వేంకటేశ్వర వైభవం ప్రవచన కార్యక్రమం దిగ్విజయంగా సాగింది. చివరి రోజైన శనివారం శ్రీ వేంకటేశ్వర స్వామి, పద్మావతీ దేవిల కల్యాణ గాథను కళ్లకు కట్టినట్టు వివరించారు. జీవుడికి పూర్వ వాసనలు వదలవ కాబట్టి ధర్మకార్యాల, ధార్మిక చితంతో ఉండాలని ఆయన సూచించారు. రాత్రివేళ కలువలు వికసిస్తాయి. పద్మాలు ముడుచుకుంటాయి. పద్మంలో ఉండే మకరందాన్ని జుర్రుకోవాలని ఒక సంధ్యాసమయంలో తుమ్మెద వాలే సమయానికి పద్మం ముడుచుకుంటుంది అయితే ఉదయాన్నే తనకు కావాల్సినంత మకరందం దొరుకుతుందని ఆలోచించుకందిట. ఇంతలో ఆ రాత్రి ఆ చెరువులో ఏనగుల గుంపు చేరి పద్మాలను ఒడ్డుక విసిరికొట్టడంతో ఉదయాన్నే ఆ పద్మం విచ్చుకోలేదు. తుమ్మెద విగత జీవిగా మారింది. ఇది తుమ్మెద కథే కాదు మానవాళి జీవితమూ ఇంతే అందుకే సర్వకాల సర్వావస్తల్లోనూ పుణ్య కార్యాల వీడకూడదు. బాల్యం, కిశోరం, యవ్వనంలో భక్తిని విస్మరించి కేవలం వృద్ధాప్యంలోనే ధర్మ కార్యాలపై దృష్టిపెట్టొచ్చనుకోవడం అవివేకమని డాక్టర్ ఆకెళ్ల విశదీకరించారు. కాలం ఎవరికోసమూ ఆగదు. కాలాన్ని బంధించే శక్తి లేదని ఆయన పేర్కొన్నారు.

జీవుడు తెలిసో, తెలీకో చేసిన తమ కర్మఫలాలు నశింపజేయడానికి పూజాదిక్రతువులు నిర్వహించడం అవసరమని విభీషణ శర్మ వివరించారు. ధరణీ దేవత, ఆకాశ రాజుల కుమార్తె పద్మావతితో శ్రీనివాసుడి కల్యాణం అంగరంగవైభవంగా జరగడంవెనుక ప్రణాళికను డాక్టర్ ఆకెళ్ల తన ప్రవచనంలో విపులీకరించారు. కష్టార్జితమే వడ్డీకాసులవాడికి ప్రియమైన ద్రవ్యం. తన హుండీలో పడే కానుకలన్నీ స్వామివారు తన చేతులు చాచి తీసుకోరు వాటిలో నిజమైన కష్టార్జితాన్ని మాత్రమే స్వీకరించి తన పెళ్లిలో కుభేరుడి వద్ద తీసుకున్న అప్పును వడ్డీ రూపేణా తీరుస్తుంటాడన్నారు. ఎవరినైనా చంపాలంటే పొడిచి చంపనక్కర్లేదు. పొగిడి చంపవ్వు అంటూ చమత్కరించి కుభేరుడి కథ వివరించారు. వెంకటేశ్వర స్వామి, పద్మావతీ దేవిల కల్యాణం అంత వైభవంగా జరగడానికి మూల కారణాలు వివరిస్తూ... సకల దేవతా గణాన్నీ తన పెళ్లిపనులకు పురమాయించిన తీరు చెప్పారు. అగ్ని దేవుడికి వంటకాల బాధ్యత, వరుణ దేవుడికి నీటి వసతి, షణ్ముఖుడికి ఆహ్వాన పత్రికలు పంచే బాధ్యత, విఘ్నేశ్వరుడికి అహంభావాలను తగ్గించే బాధ్యతలు అృగించారు కాబట్టే కల్యాణ వైభోగం అంత గొప్పగా ఉందన్నారు. స్వామి వారికి భక్తులు సమర్పించిన విలువైన ఆభరణాలలో కొన్నిఉదాహరణకు శ్రీకృష్ణదేవరాయలు సమర్పించిన పచ్చహారం, వంటివాటి ఆచూకీ అంతు చిక్కని ప్రశ్నేఅన్నారు. దేహం ఉన్నంతవరకూ మానవుడికి సందేహాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. విశేష సంఖ్యలో హాజరైన భక్తజనంతో ఆ ప్రాంగణమంతా పండగవాతావరణం నెలకొంది.

## కూటమి ప్రభుత్వం ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

* మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 13.** కూటమి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని భీమోలు గ్రామ మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు గంద్రోతు శ్రీనివాసరావు కొనియాడారు. గ్రామానికి చెందిన వేములూరి క్రాంతి బాబు అనారోగ్యం బారిన పడ్డారు. ఆయన ఆరోగ్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 88 వేల 793 రూపాయల చెక్కును టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దాకారపు అప్పారావు, కూటమి నాయకులతో కలిసి బాధితులకు అందజేశారు. స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు ఆదేశాల మేరకు తాము చెక్కును అందజేస్తున్నమన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వివిధ కారణాలతో అనారోగ్యంబారిన పడిన వారిని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆదుకొని మానవత్వాన్ని చాటుకుంటుందని అన్నారు. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే వెంకట్రాజు పేదల పాలిట దైవంగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ సందరరేగా బాధిత కుటుంబీకులు, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు

## జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో | కానిస్టేబుళ్ల శిక్షణ ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్ 13:** రాష్ట్రంలో నూతనంగా నియామకం పొందిన పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణకు జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో ఏర్పాట్లు ను శనివారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ పరిశీలించారు. ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ల కు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ సందర్శించారు . శిక్షణా కార్యక్రమాలకు అంతరాయం లేకుండా సమగ్రంగా సాగేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు ఆయన పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శిక్షణా కేంద్రంలోని బ్యారక్‌లు, క్లాస్‌రూములు, పరేడ్ గ్రౌండ్, మౌలిక సదుపాయాలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత వంటి ప్రధాన విభాగాలను పరిశీలనచేసి, మిగిలిన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ తో పాటు బెటాలియన్ కమాండ్మెంట్ పి. సత్తిబాబు , అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్. బి. ఎమ్ మురళికృష?, డిఎస్పీ (ఎస్ బి) బి. రామకృష? , డి టి సి ఇన్స్పెక్టర్ ఆర్. సుబ్రహ్మణ్యేశ్వరరావు , ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పరామర్శ



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 13:** సీతానగరం మండలంలోని సింగవరం రాపాక రఘుదేవపురం చినకోండేపూడి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మరియు రాజానగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శనివారం నాడు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని అధైర్య పడద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జోత్స్న, చల్లమల్ల సుజీరాజు ఎంపీటీసీకోమ్మిరిశెట్టి వెంకటేశ్వరరావు, గంటా శీను, చోక్క శీను, పరిమి వీర్రాజు, చీర్ల పోసియ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా

* పిఎసిఎస్ ల్లో రుణాల పంపిణీపై కఠిన నిబంధనలు
* జిల్లా సహకార అధికారి ఎమ్. వెంకట రమణ




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 13:** తూర్పు గోదావరి జిల్లాలో యూరియా పంపిణీలో రైతులు ఇబ్బందులు లేకుండా, రైతులు నిలబడాల్సిన పరిస్థితి రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారి ఎం. వెంకటరమణ పి ఏ సి ఎస్ ల సీఈఓలకు ఆదేశాలు జారీ చేశామని జిల్లా సహకార అధికారి ఎమ్ వెంకట రమణ శనివారం తెలియ చేశారు. రైతులు అవసరానికి మించి ఒకేసారి పెద్ద మొత్తంలో యూరియా కొనుగోలు చేయవద్దన్నారు.

జిల్లాలోని 107 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈఓలకు ఈ మేరకు అవగాహనా కల్పించి నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో యూరియా సరఫరా లో సూచనలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. యూరియా సరఫరా లో రైతులు నిలబడే క్యూ లైన్ల వద్ద నీడ, తాగునీరు, కుర్చీలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. రైతులు లైన్లలో ఉండాల్సిన అవసరం లేకుండానే, వ్యవసాయ సహాయకులు, మండల వ్యవసాయ అధికారులు ఇచ్చిన స్లిప్ ల ఆధారంగా రైతు సేవ కేంద్రం వారీగా దశలవారీగా పంపిణీ చేయాలన్నారు. పంట నమోదు వివరాలు ప్రతి పిఎసిఎస్ లో రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. అవసరమైతే రైతు సేవ కేంద్రం వద్దనే నేరుగా యూరియా పంపిణీ చేయాలి. యూరియా సరఫరా జరిగే సమయంలో గ్రామ , మండల వ్యవసాయ అధికారుల సమక్షంలోనే పంపిణీ జరగాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో యూరియా కొరత లేదని, వరి నాట్లు ప్రక్రియ వేగం అందుకోలేదని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు.

ఈ సందరరేగా జరిగిన సదస్సులో పిఎసిఎస్ ల్లో రుణాల పంపిణీపై కఠిన నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. అన్ని రుణాలు కేవలం అకౌంట్ పేయి ద్వారానే జారీ చేయాలన్నారు. పంట రుణాల కోసం , బేరర్ చెక్కుల జారీని నిలిపివేయాలని, నగదు రూపంలో రుణాల పంపిణీ పూర్తిగా నిషేధమన్నారు. లబ్ధిదారుల నుంచి ఖాళీ వోచర్లు, ఖాళీ సంతకం పత్రాలు సేకరించడం నిషేధమన్నారు. అన్ని పిఎసిఎస్ లు ,ఈ పాసులు సాఫ్ట్‌వేర్ ద్వారా కంప్యూటరీ కరించిన అకౌంటింగ్ ను రోజువారీగా నిర్వహించాలన్నారు. ఈ ఆదేశాల అమల్లో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మాజీ ఎంపీ భరత్ రామ్ అనుచరుల నుంచి రక్షణ కల్పించాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 13:** నగరంలోని ఒక ప్రైవేటు ఆర్థిక సంస్థ తమకు ఇచ్చిన రుణం వసూలు చేయడంలో భాగంగా ఆ సంస్థ ఏజెంట్లు తమ పట్ల అసభ్యంగా తిట్టి, భౌతిక దాడి చేశారని కోటగుమ్మం ప్రాంతానికి చెందిన మహిళా ఫ్యాన్సీ వ్యాపారులు టి. రమణమ్మ, పి.శ్రీదేవి, జె.ఈశ్వరి పి దుర్గా తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ వ్యాపారం అభివృద్ధి నిమిత్తం ముత్తూట్ ఫైనాన్స్ నుంచి రూ.50 వేల రూపాయలు రుణం తీసుకున్నామని, ఇంకా 5000 రూపాయలు బాకీ పడ్డామని తెలిపారు. రుణం వసూళ్ళ కోసం ఆ సంస్థ నుండి మట్ట సాయి అనే వ్యక్తి గత నెల 26వ తేదీన తమ ఇంటికి వచ్చి మహిళలు అని చూడకుండా తమ పైన ,తమ మాల దారణ తమ కుమారుడు పైన భౌతిక దాడి చేసి గాయపరిచారన్నారు. మట్ట సాయి వెనుక మాజీ ఎంపీ భరత్ రామ్ అనుచరుడు, కోట గుమ్మం సెంటర్లో ఫైనాన్స్ వ్యాపారం చేసే షేక్ సుభానిషేక్ సుభాని మరికొందరు వ్యక్తులతో కలిసి పడాల శీను, మరికొందరిపై భౌతిక దాడి చేశారన్నారు. ఈ దాడిపై త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామని వారు తెలిపారు. మాజీ ఎంపీ అనుచరులైన మట్ట సాయి, షేక్ సుభాని వారి అనుచరుల నుంచి తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని, నిందితులపై చర్యలు తీసుకోవాలని, తమకు పోలీసు ఉన్నతాధికారులు రక్షణ కల్పించాలని మహిళలు విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధి కి కొత్త ద్వారాలు..

* మండపేట అప్ గ్రేడ్ పై
* వివివి చౌదరి హర్షం.



**మండపేట, పెన్ పవర్, డిసెంబర్ 13:** మండపేట మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ కావడం పట్ల మాజీ ఎమ్మెల్సీ వి.వి.వి. చౌదరి (కూర్మాపురం అబ్బు) హర్షం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఈ కీలక నిర?యం మండపేట అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుచుతుందని తెలిపారు. ఈ అప్‌గ్రేడేషన్ సాధనలో నిరంతరం కృషి చేసి కీలకపాత్ర పోషించిన రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు కి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందనడానికి ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. మున్సిపాలిటీ స్థాయి పెరగడం వల్ల పట్టణ ప్రజలకు మరింత మెరుగైన సేవలు, సౌకర్యాలు, అభివృద్ధి ప్రాజెక్టులు వేగవంతం అవుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మండపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగుతుందన్నారు.

## ప్రిన్సిపల్ సెక్రెటరీ నాయక్ ను కలిసిన జగదీశ్వరి విజయ్ దంపతులు.



**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, డిసెంబర్ 13.** రాష్ట్రగిరిజన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం ఎం నాయక్ ను ఆంధ్ర ప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ సంఘం కార్యదర్శివిజయ్ నాయక్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. పోలవరం నియోజకవర్గంలోని కోట రామచంద్రపురం లో ఉన్న ఐటీడీఏ కార్యాలయాన్ని ప్రిన్సిపల్ సెక్రటరీ శనివారం సందర్శించారు. విషయం తెలుసుకున్న జగదీశ్వరి విజయ్ దంపతులు నాయక్ ను కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కొద్దిసేపు ఆయనతో ముచ్చటించారు. ఐటీడీఏ పనితీరు ప్రభుత్వం ద్వారా గిరిజనులకు అందుతున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాల తీరు, గిరిజన సమస్యలను వంటి వాటిపై చర్చించినట్లు జగదీశ్వరి తెలిపారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

* శాప్ డైరెక్టర్ జగదీశ్వరి.



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 13.** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్అథారిటీ డైరెక్టర్ కోవ్వాసు జగదీశ్వరి అన్నారు. ఏలూరు జిల్లా కామవరపుకోటలో శుక్రవారం జరిగిన పరుగు పోటీలలో పోలవరం మండలం గూటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రత్యూష విజయం సాధించి స్వర? పథకం కైవసం చేసుకుంది. ఈ సందరరేగా శాప్ డైరెక్టర్ జగదీశ్వరి పోటీల్లో విజయం సాధించిన ప్రత్యూషను శనివారంఘనంగా సన్మానించారు. అంతేకాక క్రీడ వస్తువులు, వివిధ రకాల పుస్తకాలు బహుమతిగా అందజేశారు. సందరరేగా జగదీశ్వరి మాట్లాడుతూ మారుమూల గ్రామంలో విద్యను అభ్యసిస్తున్న ప్రత్యూష జిల్లా స్థాయి టుకే రన్ పోటీల్లో పాల్గొని స్వర? పథకాన్ని సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. అంతేగాక ఆ పోటీల్లో తన ప్రతిభా పాటవాలను ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ప్రత్యూష వంటి వారిని ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. విద్యతోపాటు క్రీడల్లో పాల్గొంటూ తమ సత్తా చాటిన ఎందరో ఈరోజు క్రీడల ద్వారా ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉన్నారన్నారు. క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో సైతం రైతు ఉంటుందన్నారు. ఆ విషయాన్ని గమనించి ప్రతి ఒక్కరు క్రీడలు పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. ఆటలు ఆడటం వల్ల శారీరకంగా మానసికంగా ఉల్లాసంగా ఉండడంతో పాటు ఆరోగ్యంగా ఉంటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్ టి సంక్షేమ సంఘం కార్యదర్శి విజయ్ నాయక్ తదితరులు ఉన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com